17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 10 సెప్టెంబర్ 2024 | పేజీలు 13


### అపశృతులు దొర్లకుండా

# గణేష్ నిమజ్జనం చేపట్టండి..

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**పంపనూరు సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రాంతాన్ని సందర్శించిన ఎస్పీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన పంపనూరు సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రాంతాన్ని హంద్రీ నీవా కాలువ) జిల్లా ఎస్పీ సందర్శించారు. గణేష్ ప్రతిమలను కాలువ నీటిలో నిమజ్జనం చేయడాన్ని పర్యవేక్షించడంతో పాటు స్వయంగా ఆయన నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి ఘటనలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని డీఎస్పీ, ఎస్సైలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా... నిమజ్జనం ప్రాంతాలలో వృద్ధులు, పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా మిగతా 2లో

శింగనమల నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. కొంతమంది అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక రవాణాను తమ ఆదాయ వనరుగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వమే ప్రజలకు ఉచితంగా ఇసుక రవాణా చేపడతామని ఆదేశాలు జారీ చేసినా.. అక్రమ రవాణా ఆగలేదు... దీనిపై అధికారులు చర్యలు తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి.

### ఇసుక అక్రమ రవాణాకు

# అడ్డుకట్ట పడేనా..?





### ఇసుక అక్రమ రవాణే ఆదాయ వనరుగా

## మార్చుకున్న నాయకులు..!

**ఆ నియోజకవర్గంలో అలా... ఈ నియోజకవర్గంలో ఇలా ఎందుకో...!**



**శింగనమల,మేజర్ న్యూస్ :**
అయితే ప్రభుత్వంనకు చెడ్డపేరు తీసుకవస్తూ శింగనమల మండలంలో కొంతమంది నాయకులు అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు. అసలే శింగనమల నియోజకవర్గం ఇసుక రవాణాకు పెట్టింది పేరుగా నిలుస్తోంది. శింగనమల నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, నార్పల, బుక్కరాయసముద్రం, యల్లనూరు,పుట్లూరు ఆరు మండలాలలోను ఇసుక పుష్కలంగా దొరుకుతుంది. ఎందుకంటే నియోజక వర్గంలో పెన్నా,చిత్రావతి, కూతలేరు,తడకలేరు మరియు కాలువలు,కుంటలలో ఇసుక పుష్కలంగా లభిస్తోంది. దీంతో కొంతమంది అక్రమ ఇసుక రవాణాను ఆదాయ వనరుగా మార్చుకోవడంతో పాటు లక్షలాది రూపాయలు లాభాలు గడిస్తున్నారు. అతి తక్కువ కాలంలో అతి తక్కువ పెట్టుబడితో అక్రమ ఇసుక రవాణాతో ఎక్కువ లాభాలు గడించడంతో పాటు లక్షలు దండుకుంటున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. శింగనమల మండలంలోని పెరవలి,పెద్ద జలాలపురం, కొరివిపల్లి, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి, ఇరువేందుల, రాచేపల్లి, నిదనవాడ, సలకంచెరువు, తరిమెల, కల్లుమడి తదితర గ్రామాల వద్ద ఇసుక లభిస్తుంది. అయితే కొన్ని గ్రామాలలో ఇప్పటికే ఆగ్రామాల ప్రజలు,రైతులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడం జరిగింది. అక్రమ ఇసుక రవాణాతో సమీపంలోని బోరు బావులు ఎండి పోవడంతో పాటు తాగు,సాగునీటికీ

03



## ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

**ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ వి రత్న**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలిని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 15మంది అర్జీదారుల నుండి ఫిర్యాదు దారులను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు, మిగతా 2లో



### కలవర పెడుతున్న

## బలవన్మరణాలు..

**ఆలోచిస్తే ఆ క్షణం నిలుస్తుంది ప్రాణం..**

**రోజు రోజుకి పెరుగుతున్న ఆత్మహత్యలు..**

**సమస్యకు చావు పరిష్కారం కాదు..**

**ఒత్తిడిని అధిగమించి ఆత్మస్థైర్యంతో నిలబడాలి..**

**ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్**

**నేడు ఆత్మహత్య నివారణ దినం**

04

### సమస్యలను

# సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్:**
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్డిసిలు శిరీష, కరుణ కుమారి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 315 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ లేకుండా గడువులోగా సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని, అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆహారం వైవిధ్యం - ప్రాముఖ్యతపై మిగతా 3లో



### అభివృద్ధి పనుల్లో

## ఎక్కడా తేడా రాకూడదు

**గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ రేషన్ అందాలి**

**రైతులు సాగు చేసిన ప్రతి ఎకరానికి ఈ-క్రాప్ కావాలి**

**పార్టీ నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత దిశా నిర్దేశం**

**ఎక్కడ లోటు పాట్లు ఉన్నా..**
**నా దృష్టికి తీసుకురావాలని ఆదేశం**

**అనంతపురం మేజర్ న్యూస్:**
రాప్తాడు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ తేడా ఉన్నా.. ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రేషన్ పంపిణీ, పంటల సాగు తదితర అంశాల గురించి ఆరా తీశారు. గ్రామాల్లో నిర్మించబోయే సీసీ రోడ్లు, ఇతర పనుల విషయాలపై ఆరా తీశారు. ఎక్కడైనా సరే లోటు పాట్లు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. మిగతా 3లో



## గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్రానికి హాజరైన గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు జరిపి, మందులను పంపిణీ చేశారు. బ్రూణ హత్యల నివారణ చర్యలు, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పట్ల అవగాహన కల్పించారు. ఎవరైనా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని, ఆడ శిశువు అని గుర్తించి, బ్రూణ హత్యలకు పాల్పడితే అలాంటి వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. మంచి తెలివితేటలు కలిగిన పిల్లలు పుట్టాలంటే అయోడిన్ కలిగిన ఉప్పు ఆహారంలో తీసుకోవాలని సూచించారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల సదుపాయం అందుబాటులో ఉందని గర్భిణీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, సిహెచ్ఓ లు భవాని, భారతి, నాగ సురేఖ, రూప, ఎల్. టి రాణి, ఫార్మాసిస్ట్ మంగమ్మ, స్టాఫ్ నర్సులు సునీత, జీనతున్నిసా, ఏఎన్ఎం లు పద్మావతి, కోమల, చాముండేశ్వరి, అనూష, లలిత, సలీమా తదితరులు పాల్గొన్నారు.

## అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జనం చేపట్టండి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉండేలా చూడాల న్నారు. నిమజ్జన ప్రక్రియ కు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. బారికేడ్లు ఏర్పాటు చేయడం తో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ రహదారి గుండా వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కల్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల అధికా రులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, ఎస్సై రాజశేఖర్ రెడ్డి, తదితరులు వెళ్లారు.

## బెలుగుప్ప మండలంలో వినాయకుడి లడ్డు వేలం

### గిరిజన తండాలో అత్యధిక ధర పలికిన వినాయక లడ్డు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలములోని వినాయక పండుగ చివరి రోజు సోమవారం వినాయకుని లడ్డు వేలం వేయడం జరిగింది. స్థానిక బెలుగుప్ప గ్రామంలో వినాయక దేవస్థానంలో వినాయకుని లడ్డు భక్తుల నడుమ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన మఠం శివకుమార్ ముచ్చటగా మూడో సంవత్సరం వినాయక లడ్డు వేలంలో రూ.60,500లకు దక్కించుకున్నారు అలాగే మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో, శీర్పి గ్రామాల్లో కూడా వినాయక మండపాలు దగ్గర వేలంపాట నిర్వహించారు మండలంలో అత్యధికంగా గిరిజన తండాలో గణపతి లడ్డు వేలంలో 1లక్ష 16 వేలకు ఏం. వన్నూరు స్వామి నాయక్ లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు అని పెట్రోల్ బంక్ యజమాని గోపాల్ నాయక్ తెలిపారు. అదేవిధంగా గణపతి విగ్రహం ముందు ఉన్న పండ్లను మంజునాథ నాయక్ వ్యక్తి 17,000 రూపాయలకు వేలంపాటలు దక్కించుకున్నారు. శీర్పిగ్రామంలో వినాయకుడి లడ్డూను వేలంపాటలో నాగేంద్ర, వెంకటేష్ కలసి 16,100రూ దక్కించుకున్నరు వేలం పాటలో లడ్డును దక్కించుకున్న వారు వారి తలమీద లడ్డును ఉంచుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా వారి ఇంటికి చేరుకోవడం జరిగింది. స్వామివారి లడ్డును వేలంపాటలో దక్కించుకుంటే వారికి సంవత్సరం అంతా మంచి జరుగుతుందని గణపతి మీద నమ్మకముతో వారు వేలంపాటలో పాడడం జరిగిందని తెలిపారు.



# తొమ్మిది నెలలు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నాం

### గ్రామీణ తాగునీటి సరఫరా పథకం కార్మికులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తొమ్మిది నెలల కాలంగా వేతనాలు ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి తమను ఆదుకోవాలని ఉరవకొండ గ్రామీణ తాగునీటి సరఫరా కార్మికులు కె. శ్రీనివాసులు, సి. కేశవ, యు. మల్లికార్జున కోరారు. గ్రామీణ తాగునీటి సరఫరా పథకం కార్మికులు ఆదుకోవాలని కోరుతూ సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎస్. మహబూబ్ భాషా కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది నెలల గడిచిపోయినా గుత్తేదారులు తమకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ప్రతినెల వేతనాలు ఇవ్వకపోవడంతో ఇంటి అద్దె, విద్యుత్ బిల్లు, పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను అప్పులు చేసి నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 25నెలల ఈపీఎఫ్ తమ ఖాతాలకు జమ చేయలేదని, ఇ ఎస్ ఐ (ప్రమాద బీమా) కట్టకుండా తమను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తక్షణమే సెప్టెంబర్ 13వ తేదీలోపు బకాయి వేతనాలు చెల్లించాలని, లేదంటే మారుసటి రోజు 14వ తేదీ నుంచి విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళతా మని తాగునీటి సరఫరా కార్మికులు గుర్తు చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులను గుర్తించి తక్షణమే తమకు రావలసిన తొమ్మిది నెలల వేతనాలు చెల్లించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని తాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా ను కోరారు. ఈ కార్యక్రమంలో వై. సాదిక్ వలి, జె. ఉమాపతి, వై. లక్ష్మీనారాయణ, జి. రామాంజనేయులు, లక్ష్మణ సింగ్,బి. ఎర్ర లింగప్ప, డి. వన్నూరు స్వామి, త్యాగమూర్తి, తిప్పయ్య, శివకుమార్, హుస్సేన్ భాష, ఎన్. శంకర్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో తల్లీ బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

### - వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తాజాగా లభించే ఆకుకూరలు, కూరగాయలతో కూడిన పౌష్టికాహారమే తల్లీ బిడ్డకు శ్రేయస్కరమని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. నియోజకవర్గం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తట్రకల్, గంజికుంట గ్రామాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించగా డాక్టర్ సర్దార్ వలి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారం మీద మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు. ఆహారంలో అవసరమైన అన్ని రకాల పోషక పదార్థాలు అవసరమైన మోతాదులో ఉంటే అలాంటి ఆహారాన్ని పౌష్టికాహారంగా భావించాలన్నారు. వ్యక్తి యొక్క శారీరక, మానసిక, ఎదుగుదల సక్రమంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎంతో అవసరమని గుర్తు చేశారు. అయితే శరీరం పనిచేయడానికి కేలరీలు, పెరుగుదలకు మాంసకృతులు, రకానికి విటమిన్లు, ఖనిజ లవణాలు లాంటి అనేక పోషక పదార్థాలు తగిన నిష్పత్తిలో లభిస్తేనే మనిషి ఆరోగ్యంగాను, ఉత్సాహంగా ఉంటారని చెప్పారు. పోషక పదార్థాలు మనం తినే ఆహారంలో ఇమిడి ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. పోషక పదార్థాలు మనిషి వయసును బట్టి, వారు చేసే పనిని బట్టి అవసరమైన మోతాదులో తీసుకుంటే మేలన్నారు. ఇలాగే స్త్రీ, పురుష అవసరాలలో కూడా వ్యత్యాసం ఉంటుందని, శారీరకంగా కష్టపడి బరువు పని చేసే వారికి తేలికతో కూడిన సులువైన పనులు చేసే వారి కంటే సుమారు 11/ 2 రెట్లు అధిక పోషక పదార్థాలు అవసరమని, పెరిగే పిల్లలకు, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు పోషక పదార్థాల అవసరం అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ముసలితనంలో శక్తి, కొవ్వు పదార్థాలు తక్కువగా తీసుకోవాలని, యుక్త వయస్సు లో ఆడవారికి ఇనుము అవసరం ఎక్కువగా ఉంటుందని , అలాగే మగ పిల్లల కండర పటుత్వానికి మాంసకృతులు అధికంగా తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఏఎన్ఎం లు జ్యోతి, వరలక్ష్మి,104 డి.ఓ నటరాజ్ గౌడ్, అంగన్వాడి కార్యకర్తలు ఉమాదేవి, మాణిక్యమ్మ, ఆయాలు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఎంపీ రుద్రమ్మ, వీరభద్రమ్మ, సిబ్బంది రాముడు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో వినాయక నిమజ్జనం కార్యక్రమం సోమవారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలో దాదాపు 20కు పైగా విగ్రహాల ఏర్పాట్లు చేయడం జరిగింది. సోమవారం కోలాహలంగా వందలాది మంది భక్తుల మధ్య వినాయక నిమజ్జనం జరిగింది. జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ వినాయక విగ్రహాలతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

▸▸ మొదటి పేజీ తరువాయి

భూ-ఆస్థి వివాదాలు, ఆన్లైన్ మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా జిల్లా ఎస్పీ వి. రత్న ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం15 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు దిశా డిఎస్పీ పుట్టపర్తి ఇన్చార్జ్ ఆవుల శ్రీనివాసరావు, లీగల్ సేల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఎస్బి సి.ఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సీసీ రాఘవేంద్ర, సిబ్బంది ఉన్నారు.

## కనేకల్ క్రాస్ లో మారెమ్మ దేవి రథోత్సవం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం కణేకల్ క్రాస్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మాత మారెమ్మ రథోత్సవ సందర్భంగా సోమవారం తేరును అంగరంగ వైభవంగా లాగారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయాన్నే గంగా పూజ, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతమానామావళి, కుంకుమార్చన, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఈ రథోత్సవంలో పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో కోలాహలంగా గణేష్ నిమజ్జనం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు సోమవారం ఘనంగా ముగిసాయి. సోమవారం స్థానిక వినాయకుని దేవాలయంలో ఉదయం స్వామి వారికి ప్రభాత సేవ, అర్చన, మంగళహారతి మధ్యాహ్నం అన్నదానము కార్యక్రమం తర్వాత ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలో వినాయకుని విగ్రహం నుంచి పురవీధుల గుండా వృద్ధులు, యువకులు, అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ఒకరు ఒకరు రంగులను పూసుకుంటూ డ్రమ్స్ లు తప్పెట్ల తో డిజె పాటలకు అనుగుణంగా యువత నృత్యం చేసుకుంటూ పురు వీధుల గుండా ఊరేగింపు ద్వారా మాంగోటి చెరువు చెరుకుని వినాయకులను నిమజ్జనం చేయడం జరిగింది. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.



# ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్..

## 4400 గ్రాముల గంజాయి.. 30,500 నగదు, కారు, బంగారు చైను రెండు ఉంగరాలు స్వాధీనం...

## వివరాలు వెల్లడించిన పోలీసులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. బద్దిపూటి శ్రీధర్, వయసు 37 సంవత్స రములు, తండ్రి లేట్ బి.శంకరయ్య, స్వగ్రామము చోళ సముద్రం గ్రామము, కూడేరు మండలం, అనంతపురము జిల్లా, ప్రస్తుత నివాసము స్పందన మినీ ఫంక్షన్ హాల్ వెనుక వైపున, బళ్లారి బై-పాస్ రోడ్డు, అనంతపురము టౌన్. గుండారపు నాగరాజు, వయసు 47 సంవత్సర ములు, తండ్రి లేట్ రామచంద్రప్ప, నివాసము అంగన్వాడీ సెంటర్ దగ్గర, చోళ సముద్రం గ్రామము, కూడేరు మండలం, అనంతపురము జిల్లా. వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 4400 గ్రాములు గంజాయి. 2 సెల్ ఫోన్ లు,30,500 రూపాయల నగదు. ఒక టాటా జస్ట్ కారు, ఒక బంగారపు చైను రెండు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. బద్దిపూటి శ్రీధర్ అనంతపురము టౌన్, పాతూరు మున్సిపల్ కాంప్లెక్స్ లో టెంకాయల మండి వ్యాపారము చేస్తూ జీవనము సాగిస్తున్నాడు. తాను సంపాదించిన డబ్బులు తన జల్సాలకు చాలనందున సులభముగా డబ్బు సంపాదించాలని, అందుకుగాను గంజాయి వ్యాపారము చేస్తే డబ్బులు ఎక్కువుగా వస్తాయని ఆశపడి, తన షాపుకి టెంకాయలను ఆంధ్రప్రదేశ్ లోని అమలాపురం, రాజమండ్రి దగ్గర నుంచి, తమిళనాడు, కేరళ రాష్ట్రల నుంచి లారీలలో లోడ్ తెప్పిస్తూ వుంటాడని, అలా రాజమండ్రి లో ప్రసాద్ అనే కార్ డ్రైవర్ పరిచయం అయి, ప్రసాద్ కార్ డ్రైవర్ గాను గంజాయి వ్యాపారం కూడా



చేస్తూ వుంటాడని తెలుసుకొని అతని ద్వారా గంజాయిని కొని టెంకాయల మధ్యలో గంజాయిని పెట్టి టెంకాయల లోడులో అనంతపురమునకు గంజాయిని తెప్పించి, తన గ్రామనికే చెందిన వరుసకు అన్న అయిన గుండారపు నాగరాజు తో కలిసి గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్స్ లలో పెట్టి అనంతపురములో గంజాయి త్రాగే వారికి ఎక్కువ డబ్బులకు అమ్ముతూ వున్నారని, అదే విధంగా నిన్నటిదినం కూడా తన కారులో గంజాయిని పెట్టుకొని చిన్న చిన్న ప్యాకెట్స్ లలోకి మార్చుడానికి గంజాయిని తీసుకొని పోతూ పెట్రోల్ కోసం అనంతపురము టౌన్ బళ్ళారి బై-పాస్ రోడ్డు ఎంజి పెట్రోల్ బంక్ వద్ద ఉన్నారు. అనంతపురము జిల్లా ఎస్పీ పి .జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం డి.ఎస్.పి ప్రతాప్ పర్యవేక్షణలో అనంతపురము మూడవ పట్టన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.శాంతిలాల్ కి గంజాయి విక్రయాల గురించి రాబడిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ కే.శాంతిలాల్, ఎస్సై జి.గోపాలుడు తన సిబ్బంది సహాయంతో ఆదివారం సాయంత్రం 5.30 గంటలపుడు పై ఇద్దరు ముద్దాయిలను అనంతపురము టౌన్ బళ్ళారి బై-పాస్ రోడ్డు ఎంజి పెట్రోల్ బంక్ వద్ద అరెస్టు చేసి, వారి వద్దనుండి పై వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

# రైతులకు ప్రత్యామ్నాయ రాయితీ విత్తనం (ఉలవలు) పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందించే ప్రత్యామ్నా య రాయితీ విత్తనాన్ని (ఉలవలు) రైతులు తప్పనిసరిగా విత్తుకోవా లని లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని షేక్షాన్పల్లి రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం అందించే రాయితీ ఉలవల పంపిణీ ఏవో శుభకర్ తెదేపా శ్రేణులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వం అందించే రాయితీ వులవల మార్కెట్ ధర రూ.8700లు గా గుర్తు చేశారు. అందులో 80 శాతం రాయితీ పోను రైతు వాటా(20 శాతం) రూ.1740లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రాయితీ విత్తనం అవసరమైన రైతు తన సంతకతం తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని స్థానిక రైతు సేవా కేంద్రంలో ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బంది చిక్కన్న, గ్రామ రైతులు నరిశెట్టి చలపతి, గుర్రం నరేష్, గుర్రం జయన్న, గుర్రం లో కన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా...?

▸▸ మొదటి పేజీ తరువాయి

తీవ్ర ఇబ్బందులు వస్తాయని గమనించి ఇసుక రవాణాను అడ్డుకున్నట్లు తెలుస్తోంది. నదులలో లభించే ఇసుకతో పాటు కాలువలు, వాగులు, వంకలు, చెరువులలోని ఇసుకను గ్రామాలకు దూరంగా డంపు చేసుకొని అక్కడి నుంచి రాత్రి సమయాలలో టిప్పర్లతో ఇసుక రవాణా చేస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారనే వదంతలు విన్పిస్తున్నాయి. గతంలో కొన్ని టిప్పర్లను పోలీసులు అడ్డుకొని స్టేషన్ కు తరలించి జరిమానాలు విధించినట్లు తెలుస్తోంది.అయినా ఆప్రదేశాలను వదిలి అక్రమ ఇసుక రవాణా దారులు మరోచోట ఇసుక రవాణా చేపడుతూనే వస్తున్నారు.తాజాగా శింగనమల మండలంలోని పెద్దజలాలపురం,పెరవలి,జూలాకాలువ గ్రామాల మధ్యలో ఇసుక ట్రాక్టర్లతో ఇసుకను తీసుకొని ఓ చోటికి డంపు చేసి అక్కడ నుంచి టిప్పర్లతో రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అక్రమ ఇసుక రవాణాను ఓవైపు పోలీస్ శాఖ అడ్డుకుంటున్న అక్రమ ఇసుక రవాణా దారులు అటువంటివి తమకు పట్టవన్నట్లుగా వారి పని వారు చేసుకుంటు పోతున్నారు.అక్రమ ఇసుక రవాణాపై మిగతా శాఖలు తమకేమి పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు, రైతులు విమర్శలు చేస్తున్నారు. దీంతో ఎవరు పట్టించుకోక పోవడంతో అక్రమ ఇసుక రవాణా మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగుతోందని రైతులు,ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రావాణాకు అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గం ప్రజలు కోరుతు న్నారు.శింగనమల నియోజకవర్గం ప్రక్కనే ఉన్న తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆయన తండ్రి జెసి ప్రభాకర్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా తమ నాయకులు గానీ, తమ అనుచరులు గాని ఎవరు కూడా అక్రమ ఇసుక రవాణా చేస్తే గట్టి చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ అధికారులకు,జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మరి ఇటువంటి పరిస్థితుల్లో తాడిపత్రి నియోజక వర్గంలో అలా శింగనమల నియోజకవర్గంలో ఇలా ఎందుకు కొనసాగుతుందని పలువురు చర్చించుకుం టున్నారు.అక్రమ ఇసుక రవాణా దారులపై ఉక్కుపాదం మోపాలని రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు జిల్లా అధికారులకు తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి స్వయంగా కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.శింగనమల నియోజకవర్గంలో కూడా ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.శింగనమల నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు కూడా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి తాగు,సాగునీటికీ ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని మేధావులు తెలియజేస్తున్నారు.ఇసుక రవాణాతో బోరుబావులు ఎండిపోయే ప్రమాదముందని అక్రమ ఇసుక రవాణా దారులు రైతుల బాధలు గమనించాలని పలువురు రైతులు తెలియజేస్తున్నారు.

# అభివృద్ధి పనుల్లో ఎక్కడా తేడా రాకూడదు

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం పొలం పిలుస్తోంది ప్రారంభమవుతున్న నేపథ్యంలో.. రైతులు ఎలాంటి పంటలు సాగు చేస్తున్నారు.. ఈ క్రాప్ నమోదు వంటి అంశాల మీద దృష్టి సారించాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. మరోవైపు గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ రేషన్ సక్రమంగా అందాలన్నారు. లబ్ధిదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు ఉండకూడదన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మన పార్టీని గెలిపించారని.. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన మీదే ఉందని నాయకులతో సునీత అన్నారు.

# పౌష్టికాహారం ఆరోగ్యం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారం తోనే ఆరోగ్యం అని అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ స్పష్టం చేశారు. సోమ వారం నగరంలోని రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్న గర్భవతులు బాలింతలు, కిషోర బాలికలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె గృహ సందర్శన చేసి గర్భిణీలు బాలింతల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పౌష్టికాహారం తీసుకుంటేనే సుఖప్రసవం సాధ్యమవుతుందని వివరించారు. గర్భవతిగా పేరు నమోదు చేసుకున్నప్పటి నుంచి పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గర్భం దాల్చిన అనంతరం సరైన సమయంలో టీకాలను వేయించుకోవాలన్నారు. ప్రతినెల వేసే వివిధ రకాల టీకాల గురించి వారికి తెలియజేస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు.

## ప్రజల దహార్తిని తీర్చడం మా బాధ్యత - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రం లో నీ పలు కాలనీలల్లో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందించారు. నూతనం గా రెండు బోర్లను వేయించారు.రెండింటిలోనూ నీరు పడడంతో పైపు లైన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశిం చారు.కోటవీధి, ఉద్ధిబావి చెను, దుగుమర్రి మెన్ రోడ్డు,బస్టాండ్ మెన్ రోడ్డు ,గారబావి కొట్టలు కాలనీలో తాగునీటి సమస్య లేకుండా వీలైనంత త్వరగా చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులకు తెలియజే శారు. తాగునీటి సమస్య ఉన్న కాలనీ లకు ట్రాక్టర్లతో నీటిని సరఫరా చేయాల న్నారు.ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చేయడమే మా బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు.గ్రామ ప్రజలు కూడా కొద్దిగా సమన్వయంతో ఉండాల న్నారు. వీలైనంత త్వరగా గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### రాష్ట్ర నేత హనుమంతు పిలుపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా స్థాయి నిర్మాత్మక మహా సభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్రనేత హనుమంతు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు సావంతో కలిసి జిల్లా నిర్మాణాత్మక మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం కన్నా ముందుపుట్టి కళాశాల ఎక్కడున్న ఒక్కడున్న ఎగరేస్తాం ఎగరేస్తాం ఏఐఎస్ఎఫ్ జెండా అంటూ విద్యార్థుల అనేక సమస్యలపై పోరాడి, వాటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఏఐఎస్ఎఫ్ ఈ నెల 15, 16వ తేదీన కళ్యాణదుర్గం పట్టణంలో జిల్లా స్థాయి నిర్మాణాత్మక మహాసభ నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూల నుండి వందలాది మంది విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గోవిందు, ప్రకాష్, నవీన్, చరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరం పరిష్కరించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

తయారుచేసిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది. మంచి ఆరోగ్యం కొరకు, మనం రోజు అన్నిరకాల ఆహార పదార్థాలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా అందుబాటులో చౌకగా దొరికే పోషక విలువలున్న ఆహార పదార్థాలు ఉపయోగించాలన్నారు. తదనంతరం ద ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అండ్ ఎస్టీ కార్పొరేషన్ కార్యాలయానికి ఐ ఎస్ ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో హైదరాబాద్ కు చెందిన గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందించిన సర్టిఫికెట్ ను డిటిడబ్ల్యుఓ రామాంజనేయులుకు జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిపిఒ ప్రభాకర్ రావు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా.రవికుమార్, సిపిఓ అశోక్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, డిటిసి వీర్రాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ ఏవో జి.మారుతీ, డీఆర్డీఏ పిడి మరియు జడ్పి సిఈఓ ఓబులమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డీఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, మార్కెటింగ్ ఏడీ చౌదరి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిసిఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏవో మారుతి, కలెక్టరేట్ సూపరిం టెండెంట్ లు రియాజుద్దీన్, వసంతలత, డిపిఎం ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ అనిల్ కుమార్



**డి. హీరేహళ్ మేజర్ న్యూస్ :**మండలంలోని నాగలాపురం గ్రామం నందు సోమవారం వినాయకుని నిమర్జనాన్ని పుర స్కరించుకొని మండల తహసీల్దార్ అనిల్ కుమార్ నాగలాపురం కి విచ్చేసి అక్కడ జరుగుతున్న నిమర్జనంలో ఎటువంటి గొడవలు లేకుండా సజావుగా పూర్తి చేసుకోండి అని తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమం నందు రెవెన్యూ సిబ్బంది, పని, యన్నప్ప, పోలీస్సిబ్బంది, గ్రామపెద్దలు అందరూ హాజరైవున్నారు

## నవోదయ కాలనీలో అలరించిన వినాయకుడు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని నవోదయ కాలనీ నాలువ క్రాస్ లో వినాయకుడు అలరించాడు. హనుమంతుడు వినాయకుడిని ఆరాధిస్తున్న రూపంతో ప్రత్యేకంగా రూపొందించారు. ఈ సందర్భంగా నవోదయ కాలనీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, చంద్రశేఖర్, ప్రసాద్, సూరి, సుబ్బు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంత నుంచి భారీగా కాయగూరలు విజయవాడకు తరలింపు**

**30టన్నుల టమోటా, 30టన్నుల ఇతర కాయగూరలు సేకరణ**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** విజయవాడ ప్రాంత వరద బాధితుల కోసం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పెద్ద ఎత్తున సహాయ సహకారాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అనంతపురం నుంచి భారీ ఎత్తున కూరగాయలు ఇవాళ విజయవాడకు పంపించారు. 30 టన్నుల టమోటా, 30 టన్నుల ఇతర కూరగాయలను సేకరించి వాటని విజయవాడకు పంపించారు. ఈ వాహనాలను ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో వరద బాధితులకు అండగా నిలిచేందుకు మా బృందం వెళ్లిందని నేటి నుంచి అక్కడ వారు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. ముఖ్యంగా నిత్యవసరాలు బెడ్ షీట్స్ వంటివి స్థానికంగానే కొనుగోలు చేసి అక్కడ బాధితులకు అందజేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మంగళవారం తాను ముఖ్యమంత్రిని కలిసి వరద బాధితులకు సహాయంగా చెక్కు అందించబోతున్నట్లు దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. నగరంలో ప్రతి వ్యాపారి సాయం అందించడానికి ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రాయలసీమ బలిజ సంఘ యువజన జిల్లా అధ్యక్షుడు తొండపునాటి రమేష్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కురువ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశి విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ధరూర్ ఓబుల నాయుడు, కడియాల కొండన్న, భక్తవత్సలం నాయుడు, రాజప్ప, కరుణాకర్ నాయుడు, కొండయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు (ఐఏబి) మీటింగ్ వెంటనే నిర్వహించాలి

**శాసనమండలి ప్రీ విలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ అడ్వైజరి బోర్డ్ వార్షిక సమావేశాన్ని ఆగస్టు నెలలో నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటివరకు నిర్వహించలేదని శాసనమండలి ప్రీ విలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వైస్ శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మాట్లాడుతూ రైతుల సాగునీటి అవసరాల కోసం అవసరమైన నీటి కేటాయింపులు నిర్ణయించేందుకు ఇరిగేషన్ అడ్వైజరీ మీటింగు ఆగస్టు నెలలో జరపడం ఆనవాయితీగా వస్తోందని గుర్తు చేశారు. ఆగస్టు నెల ముగిసినా ఐఏబి సమావేశం జరపకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారని తెలిపారు. రైతులు సకాలంలో పంటలు వేసుకోవడానికి వీలుగా నీటి కేటాయింపులు ఎంత మేరకు జరుగుతాయో, ప్రాజెక్టులలో నీటి లభ్యత ఎంతో మేరకు ఉందో బోర్డు మీటింగ్ లో నిర్ణయించాల్సి ఉందని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాకు సాగునీటి కోసం ఏకైక వనరుగా ఉన్న హెచ్ ఎల్ సి కి నీరు ఎప్పుడు వదులుతారో తెలియక రైతులు పంటలు సాగు చేసుకోలేక పోతున్నారని వెల్లడించారు. ఐఏబి మీటింగు నిర్వహించి నీటి వనరుల కేటాయింపు ఎంత కాలం వరకు చేయగలుగుతారో ప్రకటిస్తే రైతులు అందుకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవడానికి వీలు ఉంటుందని, కాబట్టి వెంటనే ఐ ఎ బి మీటింగు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ వై. రామిరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల తాను కలెక్టర్ ను కలిసి లిఖిత పూర్వకంగా ఐఏబి మీటింగు నిర్వహించాలని వినతి పత్రం ద్వారా తెలిపినట్లు తెలిపారు.

## కలవర పెడుతున్న బలవన్మరణాలు..

**నేడు ఆత్మహత్య నివారణ దినం**



### ఆలోచిస్తే ఆ క్షణం నిలుస్తుంది ప్రాణం..

రోజు రోజుకి పెరుగుతున్న ఆత్మహత్యలు..

సమస్యకు చావు పరిష్కారం కాదు..

ఒత్తిడిని అధిగమించి ఆత్మస్థైర్యంతో నిలబడాలి..

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్

జీవితంలో వైఫల్యం, నిరుద్యోగం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఆత్మనూన్యత ఇలా కారణం ఏదైనా కావచ్చు. నిరాశ నిస్సహాయత తారాస్థాయికి చేరినప్పుడు భవిష్యత్తు అంధకారంగా అనిపించి, క్షణికావేశంలో కొందరు తీసుకొనే నిర్ణయం ఆత్మహత్య. చనిపోవడానికి ఎన్ని కారణాలు ఉంటాయో, బతకడానికి, బతికి గెలవడానికి కూడా అంతకు మించిన కారణాలే ఉంటాయి. తేడా మన దృక్పథం మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. ఆత్మస్థైర్యంతో సమస్యలు అధిగమిస్తే, జీవితాన్ని గెలవొచ్చని వారు సూచిస్తున్నారు.

**ఈ సందర్భంగా డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ మేజర్ న్యూస్‌తో మాట్లాడారు.**



**అనంతపురం, మేజర్ న్యూస్:**

పిల్లలు చదవలేక, చెప్పలేక, ఆందోళన, ఒత్తిడి, భయం మనసులోని మాట చెప్ప లేక, చిన్న సమస్యనే పెద్దదిగా ఊహించుకొని పిల్లలు క్షణికావేశంతో నిండు ప్రాణాలను తీసుకుంటున్నారన్నారు. పిల్లలు ఆశలు, ఆకాంక్షలతో విద్యను అభ్యసించి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల్సిన భావిపౌరులు అర్థాంతంగా బలవన్మర ణాలకు పాల్పడుతున్నారు. బిడ్డలకు చక్కగా చదువులను చెప్పించాలని తల్లిదండ్రులు భావిస్తుంటే అది నచ్చక క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అటు తల్లిదండ్రు లు, విద్యార్థులకు అవగాహన అవసరమని డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ పేర్కొన్నారు.



- నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో లెక్కల ప్రకారం ప్రతి లక్షమందిలో 12.4 శాతం మంది ఆత్మహత్యలు చేసుకోని చనిపోతున్నారు.
- 2021 గణాంకాలతో పోలిస్తే 4.2 శాతం మంది ఆత్మహత్యల సంఖ్య పెరిగింది. ఆంధ్రప్రదేశ్లో 2021 కి 2022కి పోలిస్తే 10.4 శాతం ఆత్మహత్య శాతం పెరిగింది.
- సదరన్ సిటీ అయిన విజయవాడ, కొల్లంలో 42.5 శాతం ఆత్మహత్యలు 2022లో రిపోర్టు అయ్యింది. మందు, మాదకద్రవ్యాలతో ఆత్మహత్య చేసకొను వాళ్ళు 6.8 శాతం కాగా
- 7.6 శాతం విద్యార్థులు, అందులో పరీక్ష తప్పడంతో 1.2 శాతం చనిపోతున్నారు.
- 15 నుండి 39 ఏళ్ళ మధ్య వయస్సు వారే ఎక్కువ. అందులో పురుషుల సంఖ్య ఎక్కువ. ఆత్మహత్యకు ప్రయత్నించేవాళ్ళు మహిళలు ఎక్కువ కానీ ఆత్మహత్యలతో చనిపోయేవాళు పురుషులు ఎక్కువగా ఉన్నారన్నారు.

### ఆత్మహత్య ఆలోచనలను గుర్తించే లక్షణాలు

దిగులుగా వుండటం, క్షణికావేశం, అతికోపం, భావోద్వేగాలతో త్రీవమైన ఊగిసలాట, విపరీతమైన నిరాశ నిస్పృహలు, నిద్ర పట్టక పోవడం, ఎవ్వరిని తాను కలవకపోవడం, ఒంటరిగా ఉండటం, తక్కువగా మాట్లాడటం, దినచర్యలలో మార్పులు, మాట తీరు, జీవనశైలి, ఆహారం సరిగా తీసుకోకపోవడం, చిన్న విషయాలకు ఏడ్వడం, ఏకాగ్రత లేకపోవడం, రిస్క్ ఉన్నవారు గతంలో ఆత్మహత్యాయత్నం చేసిన వారు, కుటుంబంలో ఆత్మహత్యా నేపథ్యం వున్నవారు, నిరుద్యోగం, ఆర్థికసమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు, మానసిక సమస్యతో వైద్యం పొందుతున్నవారు.

### ఆత్మహత్యల నివారణ మార్గాలు..

ఆత్మహత్య ఆలోచన లక్షణాలు కనిపించిన వారితో సన్నిహితంగా మెలగడం. వారితో సమయం ఎక్కువగా గడపడం. ఒంటరిగా ఉంచకూడదు. ప్రమాదక రమైన వస్తువులు, మందులు వారికి దూరంగా ఉంచాలి. వారితో వాదించడం, వాగ్దానికి దిగకూడదు. పిల్లలను పాఠశాలల్లో, కళాశాలల్లో మనోధైర్యం నింపేలా చైతన్య పరచాలి. వసతిగృహాలకు వచ్చిన వారికి హెరీమ్ సిక్ సెలవులు ఇవ్వాలి. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వారిలో ఉత్తేజితం నింపే కార్యక్రమాలు చేపట్టాలి. పిల్లల ప్రవర్తన పై శ్రద్ధ చూపాలి. కెరీర్ గైడెన్స్, మానసిక నిపుణులు, సైకాలజిస్టులు సంప్రదించి మందులు, కౌన్సిలింగ్ ఇప్పించాలని డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ సూచించారు.

## నకిలీ పత్రాలతో భూమిని కాజేశారు

**విచారణ చేపట్టిన డిప్యూటీ తహసిల్దార్..**

**న్యాయం చేయాలంటూ వేడుకోలు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలంలోని గుండి గాని పల్లి గ్రామంలో నకిలీ పత్రాలతో భూమిని కాజేశారు అన్న వార్త కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు సోమవారం ఈ అంశానికి సంబంధించి సంబంధిత బాధితులతో విచారణ చేశారు. బ్రహ్మసముద్రం మండల డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, గుండు గాని పల్లి గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి సంతానం సతీష్, లత, విమల లతో వారు పూర్తిస్థాయి విచారణ చేశారు. భూమి పొలానికి సంబంధించి తాము హక్కుదారులు అయినప్పటికీ తమకు చెందాల్సిన భూమిని తమకు కానివ్వకుండా నకిలీ పత్రాలతో పూర్తిగా మొత్తం వ్యవహారాన్ని మార్చేశారని డిప్యూటీ తహసిల్దార్ కు వారు తెలియజేశారు. ఈ అంశానికి సంబంధించి సర్వే నంబర్లు గతంలో తమకు తమ పూర్వీకుల నుంచి సంతరించిన ఆస్తికి సంబంధించిన పూర్వపరాలను గురించి ఆయనకు వివరించారు. తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని మొత్తం ఆస్తిని ఇష్టానుసారంగా పేర్లను నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి మొత్తం వ్యవహారాన్ని మార్చేశారని తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేసనట్లు వారు తెలియజేశారు. ఒరిజినల్ పేర్లకు కొద్దిపాటి మార్పులు చేర్పులు చేసి భూమిని ఇష్టానుసారంగా మార్చేసారని దీని ద్వారా తమకు తీవ్ర నష్టం వాటిలిందని వారు తెలియజేశారు. తమకు చెందాల్సిన ఆస్తిని చెందకుండా చేసే తాము ప్రశ్నించిన అనంతరం తమపై బెదిరింపులకు దిగినట్లు వారు వాపోయారు. తాము జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కళ్యాణదుర్గం ఆర్డీవో, బ్రహ్మాసముద్రం తహసిల్దార్లను కలిసి వినతి పత్రం సమర్పించిన అనంతరం ఈ భూమికి సంబంధించిన భూమిని ఎలాంటి ఆధారాలు లేకుండా మార్పులు చేశారని వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటిరోజు నిమజ్జనం

## – నిమజ్జనం కోసం రెండు క్రేన్లను ఏర్పాటు చేయించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం మేజర్ న్యూస్**: ధర్మవరం పట్టణంలో సోమవారం జరిగిన గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు పెద్ద క్రేన్లను ఏర్పాటు చేయించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, వీధుల్లో పోలీసుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదని ఏర్పాట్లను చేయించారు. పోలీసు శాఖ అధికారులతో పాటు వైద్య, విద్యుత్తు, ఇంకా వివిధ శాఖల అధికారులను నిమజ్జనం సందర్భంగా ఏ చిన్న సమస్య తలెత్తకుండా మంత్రి అప్రమత్తం చేశారు. పట్టణంలో విగ్రహాల ఊరేగింపు దగ్గర నుండి చెరువు వద్ద నిమజ్జనం చేసే వరకు దగ్గర ఉండి ప్రజలు ఇబ్బందులు పడకుండా మంత్రి కార్యాలయ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారు. ఆ ప్రాంతంలో తలెత్తిన సమస్యలను వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించి భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువు సమీపంలో జెసిబి లతో శుభ్రం చేయించడంతోపాటు, క్రేన్లను ఏర్పాటు చేసినందుకు మరియు పట్టణంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ధర్మవరం ప్రజలు కృతజ్ఞతలు



తెలిపారు. విజయవాడ ప్రాంతంలో వరద సహాయక చర్యల్లో పాల్గొంటూ తీరిక లేకుండా ఉన్నప్పటికీ మంత్రి ధర్మవరం ప్రజల కోసం సౌకర్యాలను కల్పించడం పట్ల ప్రజలు ఆయనకు ధన్యవాదములు తెలిపారు. నిమజ్జనాన్ని ఎస్పీ రత్న, డి.ఎస్ పి శ్రీనివాసులు టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, డిఎస్పి టి శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హరీష్, డి చెర్లోపల్లి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార మహోత్సవం..



పరిగి, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు గోవింద్ రెడ్డి, సూర్యనారాయణ, హనుమయ్య, డాక్టర్ స్వరూప రెడ్డి, వన్నప్ప, అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ పౌష్టికాహార ప్రాధాన్యత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిల్లల ఎదుగుదలలో పౌష్టిక ఆహారం ఎంతో కీలకమన్నారు గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని పిల్లలకు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలన్నారు. గర్భిణులు బాలింతల ఆహారంలో నిత్యం ఆకు కూరలు, పండ్లు, తృణధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, పాలు, మాంసకృతులు, చిరు ధాన్యాలైన రాగులు, సజ్జలు, నువ్వులు, కొర్రలు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, గర్భిణీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరుణాచలంకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

### - డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఈ నెల 18వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ఈ నెల 17వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాను పోను చార్జీలు 1400 రూపాయలు ఉంటుందని, దర్శనానికి వెళ్లవలసిన భక్తాదులు ఆన్లైన్లో గాని బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని సీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం కలదు అని తెలిపారు. భగవంతుని సేవలో భక్తులు, భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 6303151302 కు గాని 9959225859 కు గాని సంప్రదించాలని తెలిపారు.



## కందకూరు పల్లికి వెళ్లే దారిని పరిశీలించిన టిడిపి నాయకులు



రొద్దం, మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు రొద్దం మండలంలోని కందుకూరు పల్లి గ్రామానికి సిసి రోడ్డు మంజూరు అయిందని టిడిపి సీనియర్ నాయకుడు మాధవ నాయుడు తెలిపారు. సోమవారం మండల టిడిపి నాయకులు హిందూపురం మెయిన్ రోడ్డు నుండి కందకూరు పల్లికి వెళ్లే దారిని పరిశీలించారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ విషయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సవితమ్మకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ చిన్నప్పయ్య, చంద్రమౌళి, అశ్వత్ నారాయణ, నరసింహులు, చెన్నకేశవులు, దాసరి రామంజి, చంద్రశేఖర్, కనుమప్ప, హనుమన్న వెంకటప్ప, చెల్లా నరసింహమూర్తి, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

## చేనేత ఉత్పత్తుల అమ్మకాల ప్రదర్శన

### – హ్యాండ్లూమ్స్ ఏడి రమేష్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : చేనేత, సిల్క్ ఉత్పత్తులను, అమ్మకాలను ప్రోత్సహించడానికి చేనేత జౌళి శాఖ వారి ఆధ్వర్యంలో ఈ నెల 13, 14వ తేదీలలో విజయవాడలోని ఎంజీ రోడ్డులోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదిక యందు, బయ్యర్ షెల్టర్ మీట్ నిర్వహిస్తున్నారని హ్యాండ్లూమ్స్ ఏడి రమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి చేనేత, సిల్క్ సహకార సంఘములు, మాస్టర్ వీవర్లు, చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. వస్త్ర వ్యాపారులు, మాల్స్ షోరూమ్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, బయ్యర్ షెల్టర్ను సందర్శించి, ధర్మవరం పట్టుచీరలతో పాటు ఇతర చేనేత సిల్క్ ఉత్పత్తులను కొనుగోలు చేసి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించాల్సిందిగా వారు కోరారు.

## వినాయక నిమజ్జనంకు గట్టి బందోబస్తు



హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనం సందర్భంగా మండల కేంద్రంలోని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు. జిల్లా నుంచి పలువురు పోలీసులు మండల కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా వారికి ఎస్ఐ తగు సూచనలు, సలహాలు చేశారు. ఎక్కడ కూడా రాజకీయ తగాదాలకు చోటు లేకుండా, వ్యక్తిగతంగా పోకుండా, నిమజ్జనం అయ్యేవరకు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిమజ్జనం రోజు ఘటనలు జరగకుండా ముందస్తులో భాగంగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని, మండల వ్యాప్తంగా ఎటువంటి ఘటనలుకు తావు లేకుండా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు తెలియజేశారు. గొడవలకు కక్షలకు కార్పన్యాలకు, తెర లేపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధికి కళాజ్యోతి సంస్థసభ్యుల విరాళం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధికి ధర్మవరంకు చెందిన కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్కు చెక్కు అందజేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కళాజ్యోతిసాంస్కృ తిక సంస్థ అధ్యక్షుడు నారాయణ, గౌరవాధ్యక్షులు వెంకటనారాణ, కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు సింగనమల రామకృష్ణ, కార్యవర్గసభ్యులు గోరకాటి పెద్దారెడ్డి, పల్లెం వేణుగోపాల్, రాంప్రసాద్, సుందరేశం, రమేశ్ రామన్న, పోలా వెంకటనారాయణ, మధుసూదన్, మోహన్లు కలెక్టర్ను కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1,01116లను డీడీ ద్వారా అందించారు. ఈ డీడీని ప్రభుత్వానికి పంపించాలని వారు కలెక్టర్ను కోరారుదీంతో కలెక్టర్ కళాజ్యోతిసాంస్కృతిక సభ్యులను అభినందిం చారు.వరదబాదితుల సహాయార్థం కోసం ఇతర సంస్థలు కూడా చేతనైనా సహాయ అందించాలని కళాజ్యోతి సాంస్కృతిక సభ్యులు పేర్కొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతో భూమి సారవంతం..

### – వ్యవసాయ శాఖ అధికారి ఉదయ్ కుమార్



రామగిరి మేజర్ న్యూస్ : ప్రత్యామ్నాయ పంటలు భూమిని సారవంతం చేస్తాయని మండల వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారి ఈ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన సోమవారం రైతు భరోసా కేంద్రంలో మాట్లాడుతూ రైతులకు 80% రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాలు నేటి నుండి నమోదు ప్రతి రైతు సేవ కేంద్రంలో మొదలవుతుం దని ఆయన తెలిపారు. ఉలవలు , అలసందలు ,పెసలు ప్రత్యామ్నాయ పంటల కింద ఇవ్వడం జరుగుతుంది. ఒక్కో రైతుకు భూమి విస్తీర్ణం బట్టి కనిష్టంగా ఒకటి గరిష్టంగా ఐదు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని, రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు మొబైల్ రైతు వాటా మొత్తం తీసుకుని మీ గ్రామంలో ఉన్నటువంటి రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అలాగే తన పొలంలో ఏ పంట వేయలేదు కావున80% రాయితీ ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వాల్సిందిగా ధ్రువీకరణ పత్రం కూడా రైతులు సమర్పించవలెనని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ఉదయ్ కుమార్ తెలియజేశారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం...

రామగిరి మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గత మూడు రోజుల నుంచి వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుంది. సోమవారం వినాయకుని యువత ఉత్సాహంతో కేరింతల నడుమ ఘనంగా నిమజ్జనాన్ని నిర్వహించడం జరిగింది. యువకులు అన్నదానం నిర్వహించి రామగిరిలో యువకులు సోమవారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలను సమర్పించి వినాయకుని ప్రశాంతంగా నిమజ్జనం చేశారు. వినాయకుని లడ్డూని వేలంపాట నిర్వహించడం జరిగింది.



## జిల్లా ఎస్పీని కలిసిన పసుపులేటి రమేష్ బాబు




అమడగూరు, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ను జనసేన పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ పెదరాసు సుబ్ర హ్మణ్యం, గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్ నారా యణ మర్యాదపూర్వ కలిసినట్లు తెలిపారు. గంటకు పైగా జరిగిన ఆత్మీయ సమావేశం లో జిల్లాలో నెలకొన్న పరిస్థితులు, శాంతి భద్రతలు, ఆన్లైన్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, కింది స్థాయిలో కొంతమంది సిబ్బంది చేస్తున్న అధికార దుర్విని యోగం అరికట్టడం పై, సోషియల్ మీడియా ద్వారా త్వరితగతిన సమాచారం చేరవే యడం, బాధితులకు సత్వర న్యాయం చేయాలని, కింది స్థాయిలో నెలకొన్న అవినీతిని అరికట్టేం దుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు పేర్కొన్నారు. ఎస్పీ అన్ని విష యాలు నోట్ చేసుకొని తప్పకుండా మీ సూచనలు అమలు చేస్తామని చెప్పార న్నారు. పసుపులేటి రమేష్ బాబుని అభినందించారు. క్రైమ్ కంట్రోల్ విష యంలో ఎప్పటికప్పు డు తగు సూచనలు సలహాలు అందించా లని కోరారు. ఎప్ప టికప్పుడు సోషియల్ మీడియా విభాగం, సైబర్ క్రైమ్ విభా గాలు, ఐటీ విభా గాలకు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో వివిధ విభాగాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## గణపయ్య నిమజ్జనం..

నల్లమాడ, మేజర్ న్యూస్ :వినాయక చవితి పండుగను పుర స్కరించుకొని మండ లంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నెలకొల్పుకున్న గణనాథులను సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో వినా యక విగ్రహాలను పూజలను నిర్వహించారు. డ్రమ్స్ వాయిద్యాల నడుమ నిమజ్జన కార్యక్ర మానికి తరలించారు. ఇటువంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నల్లమాడ సీఐ నరేందర్ రెడ్డి పోలీస్ బృందం గ్రామాలలో పర్యటించి నిమర్జన కార్యక్రమాన్ని ప్రశాం తంగా నిర్వహించారు. కాగా మండల కేంద్రం మినహా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ ప్రతిమలను ఆయా గ్రామాల ప్రజలు నిమజ్జనం చేసినట్లు తెలిపారు. ఈనెల 10న మండల కేంద్రంలో వినాయక నిమజ్జన కార్యక్రమం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏఎస్ఐ వెంకట రాముడు, హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు, నాగరాజు, కానిస్టేబుల్ మధు, హెూమ్ గార్డ్ సూరి, తదితరులు పర్యవేక్షించారు.

## రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు విత్తనాలు

కదిరి, మేజర్ న్యూస్: ఎన్ పికుంట మండలంలోని రైతు లకు నేటి నుంచి అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీలో భాగంగా ఉలవలు సాగు చేసే రైతులంద రూ విత్తన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 80 శాతం రాయితీ పోగా 10 కేజీల బస్తా ఉలవల ధర 174 రూపాయలు రైతు చెల్లించవలసి ఉం టుందని తెలిపారు. ఇంతవరకు మండ లానికి 400 క్వింటాళ్లు ఉలవలు మంజూరు అయినట్టు వారు తెలిపారు. అలాగే ఈ పంట నమోదు సంబంధించి 95 శాతం పంట నమోదు పూర్తయిందన్నారు. రైతు సోదరులందరూ సెప్టెంబర్ 15వ తారీకు లోపు ఈ- క్రాప్ చేయించుకోవాలని తెలిపారు. మండల వ్యాప్తంగా 9500 ఎక రాల్లో పంట నమోదు పూర్తి చేశామని ఇంకా ఎవరైనా రైతులు మిగిలి ఉంటే ఇచ్చిన గడువు లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలని కోరారు.

## కేజీబీవీ కాలనీలో వసతులు కల్పించాలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పట్టణ శివారులోని కేజీబీవీ కాలనీ వాసులకు అవసర మైన మేర తాగునీరు, మురుగు కాలువలు , సీసీ రోడ్ల ఏర్పాటు, నివాస గృహాలకు డోర్ నెంబర్లు సత్వరమే ఏర్పాటు చేయాలం టూ సోమవారం సిపిఎం నాయకులు పంచాయతీ కార్యదర్శి కి మంజులకు వినతి పత్రం అందజేశారు. దినదినాభివృద్ధి చెందుతున్న కేజీబీవీ కాలనీలో ప్రజలకు కనీస మౌలిక వస తులు లేక ఇబ్బం దులు పడుతున్నా రని, చాలినంత తాగు నీరు లేక, మురుగు కాలువలు ఏర్పాటు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. కాలనీ ప్రారంభ సమయంలో వేసిన బోరు ఏర్పాటు చేసిన ట్యాంకు ప్రస్తుత ప్రజల అవసరాలు తీర్చలేక పోతున్నాయని, తక్షణమే అదనపు బోరు విద్యు త్ మోటారు ట్యాంకు ఏర్పాటు చేయాలని వారు కోరారు. మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్ళ లోని వ్యర్థాలతో నిండిన నీరు విధులలో చేరుతోం దని తద్వారా దోమలు పెరిగి కాలనీవాసులు రోగాల భారీన పడుతున్నారు. తక్షణమే తాగునీటి సౌకర్యం, సిసి రోడ్ల ఏర్పాటు, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలన్నారు, అలాగే కాలనీలోని ప్రతి ఇంటికి డోర్ నెంబర్లు ఏర్పాటు చేయాలన్నారు, కాలనీ వాసుల సౌక ర్యార్థం ప్రభుత్వ చౌక దుకాణాన్ని ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రములో కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు నాయ కులు వెంకటేష్, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబు జాన్, నౌషాద్, రామకృష్ణ, బాబు, వెంకముని తది తరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన టిప్పరు

### - తప్పిన పెను ప్రమాదం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని రెడ్డి పల్లి పరిసర ప్రాంతాల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి టిప్పర్ల ద్వారా మట్టిని తరలించడం నిత్యం జరుగుతోంది. అందులో భాగంగానే రెడ్డిపల్లి నుండి బాపన కుంట వైపు రాత్రి సమ యాల్లో అధిక లోడుతో మట్టిని తరలించడం జరుగుతోంది ఆది వారం రాత్రి యధా విధిగా మట్టిని తర లించే క్రమంలో టిప్పర్లు విద్యుత్ స్తంభాలను ఢీకొట్టడంతో సుమారు పది పోలు దాకా విరిగి పోయినట్లు గ్రామస్తుల సమాచారం అనేకమార్లు ఈ టిప్పర్ల పైన ఫిర్యాదు చేసిన పట్టించుకు నేవారు లేరని గ్రామ స్తుల కథనం ఏదైనా జరగరాని పొరపాటు జరిగి ఉంటే రాత్రి వేళల్లో సుమారు ప్రాణష్టం జరిగి ఉండేదని గ్రామస్తుల ఆవేదన రెడ్డిపల్లి చెరువు నుండి ఎటువంటి అను మతులు లేకుండా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని కూడా గండి కొడుతున్నట్లు గ్రామ స్తుల సమాచారం ఇదే విషయం కొన్ని రోజుల క్రితం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సైతం ఆ ప్రాంతాలను పరిశీలించి మట్టి తోలకూడదని ఆదేశించిన ఆయన మాటను సైతం పక్కన పెట్టి మట్టిని తరలి స్తున్నారు. రెవెన్యూ శాఖ, పంచాయితీ అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఈ మట్టి అక్రమ రవాణా నిత్యం కొనసాగుతుందన్న ఆరోపణల సైతం వ్యక్తం అవుతు న్నాయి. రెడ్డిపల్లి లో టిప్పర్లతో ఏదో ఒక రోజు పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మా ణానికి ఉపయోగి స్తున్న టిప్పర్లను కట్టడి చేయకపోతే అనేక ఇబ్బందులు గురి కావలసిన ఉం టుందని గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పం దించి అక్రమంగా చెరు వుల నుంచి తరలి స్తున్న మట్టిని తోల కుండా నివారించా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు స్పందిస్తారో ..లేదో.. వేచి చూడాల్సిందే.

## కొలువుదీరిన వెదురు వినాయకుడు..



కదిరి, మేజర్ న్యూస్: శ్రీ శ్రీ సద్గురు త్యా గరాజ స్వామి వినా యక భక్త మండల వారిచే వినాయక పర్వదినం సందర్భం గా పర్యావరణహిత వినాయకుని కదిరి 26 వార్డు త్యాగరాజు వీధి నందు గత రెండు సంవత్సరాల నుంచి పర్యావరణాన్ని కాపాడాలని మేధా వుల సూచనల మేరకు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుడు ప్రతిమలను స్థానంలో ఎదురుచేతి వృత్తితో తయారుచేసిన కాలుష్యత వినాయ కుని ప్రతిమను ప్రపంచానికి ప్రకృతికి ఉపయోగకరంగా ఉండాలని అటువంటి ఆలోచన విధానంతో వెదురుతో ఎటువంటి రసాయనాలు వాడకుండా కేవలం సాహసిద్ధమైన వెదురు తీగలతో వినాయకుని ప్రతిమ పూజించాలని సంకల్పంతో అందరూ కూడా పర్యావర ణహిత వినాయకుని ఊహించాలనేటువంటి ఆలోచన విధా నంతో శ్రీ శ్రీ సద్గురు త్యాగరా స్వామి వినాయక భక్తుల మండలి వారు ఘనంగా వినాయక చవితి ఏర్పాట్లు చేశారు.

## 11న వినాయక నిమజ్జనం సందర్భంగా కదిరిలో ట్రాఫిక్ ఆంక్షలు

### - పట్టణవాసులు వాహనదారులు సహకరించాలి - పట్టణ సీఐ డివీ నారాయణరెడ్డి



కదిరి, మేజర్ న్యూస్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున వినాయక విగ్రహ ప్రతిమలను భక్తులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహిం చారు. ఈనెల 11వ తేదీన వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తుండగా పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. మాట్లాడుతూ పట్టణంలో దాదాపుగా 150 వినాయక విగ్రహాలు రికార్డు చేయడం జరిగిందని తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలు ర్యాలీ తిలకిం చేందుకు పట్టణంలోని ప్రజలు ప్రధాన వీధుల్లోకి చేరుకుంటారని వివరించారు. ఆ సమయంలో వాహన రాకపోకలు వల్ల భక్తులు పట్టణవాసు లు ఎదుర్కొంటారని, అందుకోసం పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు వివరించారు. అత్యవసర పరిస్థితులు ఉంటే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సిఐ సూచించారు. 11న ఉదయం ఆర్టీసీ బస్సులకు, భారీ వాహనాలు, నాలుగు చక్ర వాహనాలు పట్టణంలోకి ప్రవేశం లేదన్నారు. కదిరికి బైపాస్ రోడ్డు ఉందని వాహనదారులు ఆ బైపాస్ ద్వారా వెళ్లాల ని పట్టణంలోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమ తించమని వివరిం చారు. అలాగే వినాయక నిమజ్జనం దృష్ట్యా పట్టణ ప్రజలు విగ్రహ కమిటీ ల నిర్వాహకులు సైతం పోలీసులు సహకరించాలని నిమజ్జన ర్యాలీ ప్రశాంతంగా ముందుకు సాగాలని సిఐ కోరారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తం గా వినాయక చవితి వేడు కలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు నుండి మూ డు రోజులు అనం తరం పూజ కార్య క్రమాలు ఘనంగా నిర్వహించి, ఎంతో వైభవంగా దూప దీప నైవేద్యాలు సమ ర్పించారు. భక్త భజనలు కీర్తనలు, ఎంతో వైభవంగా నిర్వ హించి ప్రతిగ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలు తో ప్రతిఇంటా పూజలు నిర్వహించారు. సోమవారం అత్యంత వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వ హించి, మూడవ రోజు స్వామి వారి ఊరే గింపు నిమర్జన వేడు కల్లో టెంకాయలు కొడుతూ తమ భక్తిని చాటుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి ప్రతి ఒక్కరూ ఊరేగిం పుకు సహకరిం చారు. స్థానిక యస్ ఐ లింగన్న ఇలాంటి అసాంఘిక కార్య కలాపాలు జరగకుండా బందోబస్తు నిర్వ హించారు.

## గంగమ్మ ఒడికి చేరిన ధనాపురం మహా గణపతి..

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలం ధనాపురం గ్రామంలో సోమవారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక విగ్రహ నిమజ్జనం జరిగింది. వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహం కొలువుదీర్చి గత మూడురోజులుగా పూజలు జరిగాయి. వినాయకుడి నిమజ్జనంకు వాహనాన్ని తరలించేందుకు వివిధ పుష్పాలతో అలంకరించి విగ్రహాన్ని భక్తుల దర్శనార్థం వీధుల్లో ఊరేగించారు. పెద్దలు, యువకులు, మహిళలు చిన్న పిల్లలతో కలిసి రంగులు చల్లుకుంటూ డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేసుకుంటూ భజనతో ఉత్సాహంగా తరలివెళ్లి భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వంశీ గ్రామస్తులు పాల్గొన్నారు.



# "పొలం పిలుస్తోంది"ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 24 నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించి అమలు చేయడం జరుగుతుందని రైతాంగం ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "పొలం పిలుస్తోంది పోస్టర్" ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖలు అయిన మత్స్య, ఉద్యాన,పట్టు పరిశ్రమ ,సేంద్రియ, మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో ఒక బృందాన్ని భాగస్వామ్యం చేసి క్షేత్రస్థాయిలో పొలం బాట పట్టాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. పంట సాగులను పరిశీలించి లోపాలను గుర్తించడం జరుగుతుందని, అలాగే అధికారులు రైతుల నుంచి సేకరించిన వివరాలు ఉన్నతాధికారులకు నివేదించడంతో పాటు రైతులకు అవసరమైన కార్యక్రమాలు చేపడతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచాలన్న లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతులకు ఎంతో మేలు చేకూర్చే ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని పంట సాగుపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాస్త్రవేత్త లు ,ప్రజాప్రతినిధుల నేతృత్వంలో పొలంబాట, పంటసాగుపై చర్చలు , రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు క్షేత్రస్థాయిలో పంట సాగు సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడి, అధిక ఉత్పత్తి, నికర ఆదాయం దిశగా రైతులను ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై వి సుబ్బారావు, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి పద్మమ్మ, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపీ సుదర్శన్ పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు సప్తగిరి క్యాంపర్ చేయూత

**- జిల్లా కలెక్టర్ కు రూ. 5 లక్షల చెక్కు అందజేత**

**- వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయం**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్ :** వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. వరద బాధితులకు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేయాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో లోలూరు వద్దనున్న సప్తగిరి క్యాంపర్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.హనీఫ్ రూ.ఐదు లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ... సామాజిక సేవలో భాగంగా సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు వరద బాధితులకు సహాయార్థం ఐదు లక్షల రూపాయలు అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా సప్తగిరి క్యాంపర్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.హనీఫ్ మాట్లాడుతూ.. సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్లు మహేష్ రెడ్డి , శిల్పారెడ్డి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ లో గత 20 రోజులుగా విజయవాడ, కృష్ణా, గోదావరి పరిసర ప్రాంతాల్లో పెను తుఫాను ప్రభావంతో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. తమ కంపెనీ ద్వారా సామాజిక సేవలో భాగంగా జిల్లా కలెక్టర్ కు ఐదు లక్షల చెక్కును ఇవ్వడం జరిగిందన్నారు. ఏదైనా విపత్తులు జరిగినప్పుడు తమవంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి వైద్య పరికరాలు కోసం 20 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు.

## అర్జీదారులకు జవాబుదారీగా పరిష్కారం చూపండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 95 పిటీషన్లు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కు ప్రజల నుండీ 95 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

## 'అనంత'కు చేరుకున్న ఇండియా ఏ, బీ జట్లు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియం నందు నిర్వహిస్తున్న దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీకి సంబంధించి ఇండియా టీమ్ ఏ, టీమ్ బి జట్లు సోమవారం బెంగళూరు నుండి అనంతపురంకు చేరుకున్నాయి. ' బీ ' జట్టు క్రీడాకారులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉమెన్స్ ఆపరేషన్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ లాజిస్టిక్ మేనేజర్ గౌరీ శంకర్, యుగంధర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

ఇండియా ఏ జట్టు : మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), రియాన్ పరాగ్, ఎస్.కె. రషీద్, తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షయ్ వాడ్కర్, థనుష్ కోటియన్, షమ్స్ ములానీ, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, కుమార్ కుషర్గా, శాశ్వత్ రావత్, అక్విబ్ ఖాన్, ప్రథమ్ సింగ్, సునీల్ జోషి (కోచ్). ఇండియా బి జట్టు : అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), రింకూ సింగ్, నవదీప్ సైనీ, వాషింగ్టన్ సుందర్, ముఖేష్ కుమార్, ఆర్. సాయి కిషోర్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, సుయాష్ ప్రభుదేశాయ్, రాహుల్ చాహర్, ఎన్. జగదేసన్, హిమాన్షు మంత్రి, సౌరాశిష్ లహరి, మోహిత్ అవస్తి, జర్ణయిల్ సింగ్, సితాన్షు కోటక్ ( కోచ్).



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, ఓడి చెరువు, ఎన్‌పి కుంట,
గాండ్లపెంట, తలుపుల, విడపనకల్లు,
వజ్రకరూరు, అమరాపురం, రొళ్ల,
గుడిబండ, అగళి



## ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరించాలి..

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 174 అర్జీలను స్వీకరించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మీ శాఖలలో కింద స్థాయి సిబ్బందితో సమన్వయంతో చేసుకొని శాఖలోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కోర్టు కేసులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో కౌంటర్ ఫైల్స్, అపిల్ దాఖలు చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి సిబ్బంది కారణంగా ఏమైనా తప్పులు జరిగితే ఉపేక్షించబోనని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

# చిత్తశుద్ధితో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించాలి

- ఈనెల 13వ తేదీలోపు బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి
- ప్రభుత్వ కార్యక్రమాల గురించి అవగాహన పెరిగేలా ప్రతి గురువారం ఆల్ ఇండియా రేడియోలో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం మేజర్ న్యూస్:**
వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బదిలీలు, ఆల్ ఇండియా రేడియోలో చేపట్టబోయే కార్యక్రమాలు, విజయవాడ వరద సహాయక చర్యలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో ఈనెల 13వ తేదీలోపు బదిలీల ప్రక్రియ పూర్తి కావాలని, ఇందులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఖచ్చితంగా ఎవరెవరిని బదిలీ చేయాలనే జాబితా తయారు చేయాలని, వెయిటింగ్ ఫర్ పోస్టింగ్స్ ఉంటే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అనంతరం ఖాళీల వివరాలు కార్యాలయాల్లో ప్రదర్శించాలన్నారు. జిల్లా అధికారుల స్థాయిలో జరిగే బదిలీలు పూర్తి చేయాలని, ఎలాంటి సందేహం ఉన్న డిఆర్ఓని, జిల్లా కలెక్టర్ ని సంప్రదించాలన్నారు. విజయవాడ వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి 182 మంది అధికారులు, సిబ్బందిని కేటాయించగా, పూర్తిస్థాయిలో వారు అక్కడికి వెంటనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో ప్రతి గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు అరగంట సేపు ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు, రైతులకు తెలియజేయాలని, ప్రతి వారం ఈ కార్యక్రమం నిర్వహించాలని, ఇందులో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొనాలన్నారు. ఈ వారంలో గురువారం సీసీఆర్సీ కార్డుల గురించి, అర్హత, రుణాలు ఎలా పొందాలి అనే విషయమై ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించాలని, ఇందులో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, ఎల్డీఎం పాల్గొనాలని, రైతులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు తెలియజేయాలని, సమస్యలకు మండల, గ్రామస్థాయిలో పరిష్కారం చూపించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల గురించి అవగాహన పెరిగేలా ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే పలు కార్యక్రమాలు చిత్తశుద్ధితో నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణలో సృజనాత్మక ఆలోచనలు చేయాలని, మంచి నైపుణ్యాలు ఉన్న వారిని గుర్తించి వారు ఇందులో పాల్గొనేలా చూడాలని, జిల్లా అధికారులందరికీ కార్యక్రమాల నిర్వహణపై ముందుకు సమాచారం అందించాలన్నారు. కొద్దిరోజులు కిందట విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం బాగా చేయడం జరిగిందని, అన్ని శాఖలు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చక్కగా నిర్వహించాలన్నారు. గుత్తి పట్టణంలో ఒక ప్రైవేట్ హోటల్లో అపరిశుభ్రంగా ఇడ్లీ తయారు చేస్తున్నారని వాట్సప్ లో ఒక రిటైర్డ్ అధికారి తెలపడంతో సంబంధిత అసిస్టెంట్ ఫుడ్ ఇన్స్పెక్టర్ అక్కడికి వెళ్లి పరిశీలించి పరిశుభ్రమైన వాతావరణంలో వండాలని అవగాహన కల్పించడం జరిగిందని, ఈ విషయమై బాగా పనిచేసిన అసిస్టెంట్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ని జిల్లా కలెక్టర్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వం నగర్ వన్ యోజన కింద అర్బన్ బాడీలకు రెండు కోట్ల రూపాయల వరకు నిధులు ఇవ్వబోతున్నారని, అర్బన్ ప్రాంతం నుంచి పది కిలోమీటర్ల లోపు నగర్ వన్ యోజన కోసం అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, గురుకులాలు, కేజీబీవీల పరిధిలోని హాస్టల్స్, పాఠశాలల్లో ముఖ్యమైన అధికారుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించాలన్నారు. కలెక్టర్స్ కాన్ఫరెన్స్ కు సంబంధించి ఆయా శాఖల పరిధిలో పిపిటిలను తయారు చేయాలని, మండల స్థాయిలో ఎంపీడీవోలు మండల వైజ్ ప్రొఫైల్ కూడా తయారు చేయాలన్నారు. జడ్పీఎన్ఎఫ్ కు సంబంధించి జిల్లా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎస్డిసిలు కరుణకుమారి, శిరీష, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా.రవికుమార్, సిపిఓ అశోక్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, డిటిసి వీర్రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ ఏవో జి.మారుతీ, డీఆర్డీఏ పిడి మరియు జడ్పి సిఈఓ ఓబులమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డీఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, మార్కెటింగ్ ఏడీ చౌదరి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిసిఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏవో మారుతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, డిపిఎం ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు మహిళా ఆటో డ్రైవర్ యూనియన్ చేయూత




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వరద బాధితులను ఆదుకోవడానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పి రామకృష్ణ పిలుపుమేరకు జిల్లాల్లో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా సోమవారం ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అనంత మహిళా ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు హమీద్ భాను, అస్మిత్ భాను వరద బాధితుల సహాయార్థం రూ. 4000 నగదు, 25 కేజీల బియ్యం ప్యాకెట్ ను ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున సమక్షంలో అనంత జిల్లా సిపిఐ కార్యదర్శి జాఫర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ వరద బాధితులకు సహాయార్థం సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విరాళాలు సేకరించి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాకు న్యాయం చేయండి కలెక్టర్ కు ఫిర్యాదు




**పరిగి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం నాలుగు సొసైటీలకు పరిగి దగ్గర 2003 వ సంవత్సరం ఆర్ సి నెంబర్ 1245/2003బి4-25న అప్పటి కలెక్టర్ కల్లు గీత కార్మికులకు 24 ఎకరాల45 సెంట్లు భూమిని ప్రైవేటు వ్యక్తి దగ్గర నుంచి ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయించారు. దానిలో ఈత చెట్లు పెంచుకొని జీవనం కొనసాగించాలని తెలిపారు. ఆ క్రమంలో హిందూపురానికి చెందిన కల్లు కాంట్రాక్టు దారుడు బడాబాబు పాసు పుస్తకాలు ఉన్నవారిని బెదిరించి సంతకాలు పెట్టించుకుని 4 ఎకరాలు అమ్మడం జరిగింది. మిగిలిన ఆస్తిని కూడా యాభైలక్షలకు ఒక డాక్టర్ దగ్గర నుండి అగ్రిమెంట్ వేయించి మొత్తం రెండుకోట్ల నలభై లక్షలకు మొత్తం భూమిని అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఈ సమస్యపై పరిగి సొసైటీ ప్రెసిడెంట్ ఈ ఆంజనేయులు, న్యాయవాది రవికుమార్ సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే విచారణ జరిపిస్తామని తెలిపారు.

# గోకులంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డ్ గోకులంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా గోకులం వినాయక కమిటీ వద్ద ముందుగా వినాయక లడ్డు వేలం వేశారు. ఇందులో పాల్గొన్న జ్యోతి విశ్వ సాయి కిరణ్ అనే యువకుడు 36,000 వేల రూపాయలకు లడ్డు సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం 21,000 వేలు లడ్డు వేలం లో రాగా ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 36,000 వచ్చిందని తెలిపారు. లడ్డు వేలం పాడిన యువకుడే వినాయక విగ్రహానికి 60,000 రూపాయలు విరాళం ఇచ్చినట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అక్కడ ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో యువత కేరింతల కొడుకు పాల్గొన్నారు. కృష్ణాపురం హరికృష్ణ అనే యువకుడు ఉట్టి కొట్టగా ఆయనకు 5116 నగదు బహుమతి ఇచ్చారు. అనంత గోకులం వినాయక కమిటీ సభ్యుడు భూమి గానీ రాజశేఖర్ వినాయక ప్రతిష్ట కోసం అన్ని విధాల కృషి చేసినందుకు ఆయనను కమిటీ సభ్యులు శాలువాలు పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోకులం యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా గణనాథుడు నిమగ్నోస్తవం






**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని వీధులలో ఘనంగా గణనాథుడి నిమగ్నోస్తవం అంగరంగ వైభవంగా యువత కేరింతల నడుమ గణపతి ముప్ప ఒరియో ముంచి తిమ్మప్ప ఓరియో అనే నినాదాలతో మండల వ్యాప్తంగా పురవీధుల గుండా ఒకటే నినాదంతో గణనాథుడి నిమగ్నోస్తవం అంగరంగ వైభవంగా ఆయా కమిటీల వారి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. శనివారం గణనాథుని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కూర్చోబెట్టి రెండు రోజులు ప్రత్యేక పూజలు గణనాథుడికి ఇష్టమైన పదార్థాలను అందజేసి ప్రత్యేక పూజలు అనంతరం మూడవరోజు సోమవారం గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ఆయా వీధులలో ఆయా కాలనీలలో ఆయా గ్రామాలలో వేద పండితులతో పూజల అనంతరం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో గణనాథుడికి అంగరంగ వైభవంగా నిమగ్నోస్తవం నిర్వహించారు. ఎక్కడ గాని చిన్నపశృతి లేకుండా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్న తరుణం అదేవిధంగా పోలీసుల బందోబస్తు నిర్వహణలో ఈ కార్యక్రమాలు నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరు ఎలాంటి సంఘటనలకు పాల్పడకుండా ఒక పద్ధతిగా భక్తిశ్రద్ధలతో నివాగ్నోస్తవం జరగడం గొప్ప ఆనందం మండల వ్యాప్తంగా ప్రజలు తమ సంతోషాలను మేజర్ న్యూస్ ద్వారా వ్యక్తపరిచారు. వివిధ రకాల తో వివిధ వేషధారణలతో మూడు రోజులుగా గణనాథుడి మండపాలలో ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే హిందూ ముస్లింల ఐక్యతతో ఈ కార్యక్రమం జరగడం ఒక ప్రత్యేకతగా నిలుస్తోందని పలువురు తమ సంతోషాలను వ్యక్తపరుస్తున్నారు. రెండు గంటల నుండి కొత్తపల్లి క్రాస్, పెద్దమ్మ గుడి, వాల్మీకి సర్కిల్, మెయిన్ బజార్, డిఎల్ రోడ్, తదితర పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకొని గ్రామం మొత్తం తీర్థ ప్రసాదాలను అందజేస్తూ వారి వారి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో చెరువులో నిమగ్నం నిర్వహించుకోవడం జరిగింది. ఎక్కడ కానీ మండల వ్యాప్తంగా చిన్న అపశృతి కూడా జరగకుండా పోలీస్ శాఖ వారు ముందస్తు చర్యలు చేపట్టడం బందోబస్తు నిర్వహించడం గణనాథుడి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా హిందూ సంప్రదాయాలతో పెద్ద ఎత్తున అందరి ఐకమత్యంతో కులమతాలకతీతంగా రాజకీయ పార్టీలకతీతంగా ఒకే కులం ఒకే మతం ఒకే పార్టీ అనే నినాదాలతో గణనాథుడి పండుగ అందరి హృదయాలలో గుర్తుండిపోయే విధంగా నిర్వహించుకోవడం హిందువులకు ఒక గొప్ప పండుగని పలువురు తమ సంతోషాలను వ్యక్తపరిచారు ఆయా మండలాల వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం లడ్డూల వేలం పాటలు నిర్వహించుకోవడం అత్యధికంగా శిరిడి నగర్ లో వినాయకుడి విగ్రహం వద్ద 50వేల 500 లడ్డు వేలంపాటలో దక్కించుకోవడం అదే కోవలో వివిధ కాలనీలలో వివిధ వీధులలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం అందులో ముఖ్యంగా మాజీ సర్పంచ్ డిసి ఈశ్వరయ్య, తొగట వీర క్షత్రియ సంఘం సి సి హరి, డీసీ లోకేష్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు ముఖ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం వారికి సంబంధించిన వారి శక్తియుక్తులతో ప్రోత్సాహాలు అందించడం విశేషంగా నిలుస్తోందని చెప్పవచ్చును. సీఐ రాఘవన్ పర్యవేక్షణలో ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా వినాయకుడి మండపాల కమిటీ సభ్యులు, గ్రామాల భక్తాదులు, వీధులలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాస్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**–దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా పాస్టర్లకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని సోమవారం సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు, బిషప్ శామ్యూల్ శ్రీనివాసులు, ఇస్సాక్, ప్రదీప్, పాస్టర్ జాన్‌మార్క్‌తో కలసి డిఆర్వోకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపీ ముత్యాలు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 1500 మంది పాస్టర్లు ఉన్నారన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందడం లేదన్నారు. ప్రభుత్వం పూజార్లు ముస్లిమ్స్ ముల్లా సాబ్ లుకు, ప్రతినెల గౌరవవేతనం ఇస్తోందని, అదే తరహాలో క్రిస్టయన్ పాస్టర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఎన్నికల ముందు నారా లోకేష్ పాదయాత్రలో వినతిపత్రం కూడా అందచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీ మేరకు ప్రతి పాస్టర్‌కు రూ.15,000 గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. జిల్లాలో ప్రతి పాస్టర్స్‌కు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఇంటి స్థలాలు పక్క ఇల్లు మంజూరు చేయాలని, మండల స్థాయిలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. క్రిస్టియన్ పాస్టర్లకు రక్షణ కల్పించాలని,గ్రామాల్లో నివసించే క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం,యువతకు జీవనోపాధి గురించి వారికి స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు.



# వాహనాలకు ఎఫ్‌సీలు ఆర్టీవో కేంద్రంల్లోనే జారీ చేయాలి

**– జిల్లా కలెక్టర్, డీటిసికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వినతి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వాహనాలకు ఎఫ్‌సీలు జారీ గతంలో ఆర్టీవో కేంద్రాల వద్దనే జారీ చేశారని, ఈనెల 1 నుంచి ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏపీ ఎమ్మార్పీఎస్ పీఎం రామాంజినేయులు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా వినోద్‌కుమర్, జిల్లా రవాణా శాఖ డిప్యూటి కమిషనర్ ఎం.వీర్రాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామాంజినేయులు మాట్లాడుతూ తాడిపత్రి డివిజన్‌లో ఆర్టీవో కార్యాలయం ఉండటంతో ఈ ప్రాంత ప్రజలు తమ వాహనాలకు ఇక్కడే ఎఫ్‌సీలు చేయించారని, ప్రస్తుతం రద్దు చేయడంతో అనంతపురముకు 60 కిలోమీటర్లు వచ్చి వాహనాలకు ఎఫ్‌సీలు చేయించుకోవాలతో అదనపు ఖర్చుతో పాటు సర్వర్ సమస్య, తదితర సమస్యలతో పనులు జరగ్గక వాహనదారులు నష్టపోతున్నారని వివరించారు. తాడిపత్రి ప్రాంతం ఇండస్ట్రీయల్ ఏరియగా ఉండటంతో కచ్చితంగా అక్కడే ఆర్టీవో కార్యాలయంలోనే ఎఫ్‌సీలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతపురం జిల్లా ఇన్చార్జ్ వైఎస్ రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి చిన్న బాలరాజు, రాష్ట్ర యువసేన అధ్యక్షులు మహానంది,మల్లికార్జున ,తాడపత్రి టౌన్ ఇన్చార్జ్ తిరుపతయ్య ,జాన్ వెస్లీ పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం శింగనమల నియోజకవర్గ అధ్యక్షులుగా బోయ నరేశ్..

**– బీకేఎస్ అధ్యక్ష, కార్యదర్శులుగా మోహన్, మునీంద్ర – అనంతపురం కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందుకున్న నాయకులు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : బీసీ సంక్షేమ సంఘం శింగనమల నియోజకవర్గ అధ్యక్షులుగా బోయ నరేశ్, బుక్కరాయస ముద్రం మండల అధ్యక్షులుగా మోహన్, కార్యదర్శిగా మునీంద్రలను ఎంపిక చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జోగి రాజేంద్ర, రాయలసీమ యువజన అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్, జిల్లా యువజన అధ్యక్షులు చిత్రా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ఆర్ నాగభూషణం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సంఘంలో వీరితోపాటు చేరిన 30 మందికి కండువాలు వేసి ఆహ్వానించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జోగి రాజేంద్ర మాట్లాడుతూ.. బీసీ సమస్యలపై పోరాడాలని, బీసీ సంఘానికి వెన్నుదన్నులా ఉండాలని, సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తమపై నమ్మకం ఉంచి తమకు ఈ పదవి ఇచ్చిన సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ ఆచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, యువజన ఉపాధ్యక్షులు గోసల బాలకృష్ణ, శివ రుద్రయ్య, కార్యదర్శులు కొడికి మధు, ప్రవీణ్ రాజ్, బోయ సంఘం నాయకులు అక్కులప్ప, సాయి, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



# డా.మనవల ఆంజనేయులు జాతీయ అవార్డుకు ఎంపిక

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈనెల 14న కర్ణాటక బెంగళూరులోని జక్కూరులో నిర్వహించనున్న సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రజా సేవకుడు డాక్టర్ మనవల ఆంజనేయులుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందజేయనున్నారు. జాతీయస్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో అనంతపురం జిల్లా పామిడి వాసి డాక్టర్ మనవల ఆంజనేయులు ఈ అవార్డు అందుకోనున్నారు. అటు అఖిల భారత దళిత, గిరిజనుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులుగా ఉంటూ.. ఎంతో మంది దళిత, గిరిజనుల అభివృద్ధి కోసం శ్రమించడమే కాకుండా వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాటుపడ్డారు. ఇటు మనవల ఆంజనేయులు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇతని సేవలను గుర్తించిన సోమల ఫౌండేషన్.. డాక్టర్ మనవల ఆంజనేయులును డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు ఎంపిక చేసి 12వ వార్షికోత్సవంలో ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను కూడా వారు పంపారు. అనంతపురం జిల్లా పామిడికి చెందిన మనవల ఆంజనేయులుకు జాతీయ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.





## వినాయక మండపంలో అన్నదానం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అన్నదాత సుఖీభవో అంటూ వినాయక మండపం నందు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నదాన సహకారంగా బి. లోక్నాథ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విగ్నేశ్వరుని ఆశీస్సులతో తమ కుటుంబానికి ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ఆశీర్వచంచారు. ఈ నేపథ్యంలో పదుల సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లోక్నాథ్ కుటుంబానికి మంచి జరిగేలా ఆ విగ్నేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని భక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం పిలుపుతో విరాళాలు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు దాతలు విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. ధర్మవరం కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ వారిచే ముఖ్యమంత్రి సహాయనిధికి 1,1116 రూపాయలను డిడిని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాజ్యోతి అధ్యక్షులు నారాయణ గౌరవాధ్యక్షులు వెంకటనారాయణ, కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు సింగనమల రామకృష్ణ , కార్యవర్గ సభ్యులు జగ్గా వేణుగోపాల్, గోరకాటి పెద్దారెడ్డి,పళ్లెం వేణుగోపాల్ ,రాంప్రసాద్, సుందరేశం, రమేష్, రామన్న ,పోలా వెంకటనారాయణ, మధుసూదన్, మోహన్ దాస్ పాల్గొన్నారు.

## గుంజీలు తీస్తూ సత్యసాయి కార్మికుల నిరసన

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవపురం వద్దగల సత్యసాయి పంపు హౌస్ వద్ద సత్యసాయి తాగునీటి కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులు గుంజీలు తీస్తూ నిరసన చేపట్టారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 7 నెలలుగా జీతాలు అందలేదని, 11నెలలు పిఎఫ్ అందించలేదని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించలేదని, అధికారులు జీతాల సమస్యను పరిష్కరించాలన్నారు. కుటుంబ పోషణ భారమైందన్నారు. సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.



## 19వ రోజుకు చేరిన సత్యసాయి తాగు నీటి పథకం కార్మికుల నిరసన

నల్లమాడ, మేజర్ న్యూస్: సత్యసాయి తాగు నీటి పథకంలో పనిచే స్తున్న కార్మికుల సమస్యలు పరిష్క రించాలని చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారంతో 19 రోజులకు చేరుకుంది. తమ ప్రధాన డిమాం డ్లను ఉన్నతాధికా రులు చొరవ చూపి తమకు రావాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, నల్లమాడ మండ లంలోని కొత్తపల్లి తండా సమీపంలో ఉన్న సత్యసాయి పంప్ హౌస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ టియు నాయకులు మద్దతు తెలిపారు. సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ 11 నెలలు పిఎఫ్ ఈఎస్ఐ సంబంధించిన నిధులను వెంటనే జమ చేయాలని, ఆరు నెలల వేతనాలను వెంటనే విడుదల చేసి కార్మికుల ఆదుకోవా లని ఉద్యోగ భద్రత కల్పించాలని, సత్య సాయి తాగునీటి పథకం లో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంక టేష్, శంకర, నాగభూషణం, ఓబిరెడ్డి, శామీర్, రామ్మోహన్ రెడ్డి, రామ్మోహన్, గంగన్న, రామాంజనేయులు, శ్రీనివాసులు, కేశవ తదితరులు ఉన్నారు.



# క్రీడా మైదానంలో క్రీడలు

## – ఎంఈఓ గోపాల్ నాయక్

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్ :ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ధర్మవరం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు క్రీడలను ఈ నెల 12, 13వ తేదీలలో (రెండు రోజుల పాటు) నిర్వహించాలని సమావేశంలో ఎంఈఓ గోపాల్ నాయక్, మండల కోఆర్డినేటర్ పిడి రఘునాథ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగేంద్ర తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎఫ్ జి ఎఫ్ ఐ గేమ్ లో వాలీబాల్, కోకో, కబడి, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ లలో బాలురు, బాలికలకు అండర్ 14 అండర్ 17 విభాగాలలో నిర్వహిస్తారని



మండల కోఆర్డినేటర్ పిడి రఘునాథ్ నియోజవర్గ కోఆర్డినేటర్ నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సరళ, ఇతర పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మరోసారి దాతృత్వం చాటుకున్న స్పందన హాస్పిటల్ డాక్టర్లు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజుల కిందట విజయవాడలో వరదలు రావడంతో విజయవాడ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతూ తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు లేక అన్ని కోల్పోవడం జరిగింది. ఈ దిశలో రాష్ట్రంలోని పలువురు తమవంతుగా సహాయ సహకారాలను అందిస్తు, దాతృత్వమును చాటుకుంటున్నారు. ఇందులో భాగంగానే శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలోని సాయి నగర్ లో గల స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్, భార్య డాక్టర్ సోనియాలు తమవంతుగా రెండు రోజులపాటు విజయవాడకు నేరుగా వెళ్లి తమ దాతృత్వమును చాటుకున్నారు. తొలుత మొదటిరోజు 300 దుప్పట్లను సత్య కుమార్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. తర్వాత రెండవ రోజు గన్నవరంలో మెడికల్ క్యాంపులో భాగంగా రోగులు పడుకోవడానికి కప్పుకోవడానికి 500 బెడ్ షీట్స్, 500 బెడ్ స్ప్రెట్స్ ను కలెక్టర్ కార్యాలయంలో అత్యవసరంగా వారు అందజేశారు. అనంతరం డాక్టర్ బషీర్ మాట్లాడుతూ ఇటువంటి సమయాలలో ప్రజలందరూ,




అదేవిధంగా వ్యాపారస్తులు కానీ దాతలుగాను సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ కృష్ణ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ సుహాసిని ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని మాకు కల్పించిన ప్రభుత్వానికి అధికారులకు డాక్టర్ బషీర్, సోనియాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరద బాధితులకు విరాళం అందించిన మహిళా సమాఖ్య సభ్యులు

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక మహిళా సమాఖ్య సభ్యులు సోమవారం వరద బాధితులకు సీఎం సహాయ నిధి కొరకు లక్ష యాభై వేల రూపాయల చెక్కును అందివ్వడం జరిగింది. హిందూపురం పట్టణం మెప్మా విభాగానికి చెందిన తెలుగు తల్లి పట్టణ సమాఖ్య ,భరతమాత పట్టణ సమాఖ్య సభ్యులు వారి సొంతంగా పొదుపు చేసుకున్న మొత్తంలో రూ. 1,50,000 జమ చేసి ఆ మొత్తాన్ని సీఎం సహాయ నిధికి అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఆ చెక్కును స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వానికి పంపారు.ఈ సందర్భంగా పార్లమెంటు జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ బల రామిరెడ్డి ,పట్టణ అధ్యక్షులు డి .ఈ .రమేష్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు స్వతహాగా పొదుపు మొత్తం జమ చేసి వాటి ద్వారా రుణాలు పొంది ఆర్థిక చైతన్యం తో వుంటారని ఇప్పుడు వరద బాధితులకు తమ సొంత



డబ్బును కొంత ఇవ్వడం అభినందనీయమని ఇలాంటి సేవ చాలా గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పరిమళ , మహిళా నాయకురాలు వెంకటలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి , పట్టణ సమాఖ్య సంఘాల ప్రతినిధులు మల్లికా భాను ,కవిత ,ఎస్సిబా నాయకులు షఫీ ,బాబు, వెంకటేష్ ,కొట్నూర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న చీకటిమానిపల్లి

## – గ్రామంలో ఎటు చూసినా అపరిశుభ్రత

తనకల్లు , మేజర్ న్యూస్ : దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలని.. గ్రామాల అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుం దని మహాత్ముడి ఆశయం. అభివృద్ధి మాట దేవుడెరుగు.. చీకటిమానిపల్లి గ్రామం కంపు కొడుతోంది. గ్రామం లోని పలు వీధులలో పాదచారులు నడవా లంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. బజారులో డ్రైనేజీ నీరు కాలువల ప్రవహి స్తున్నది. పంచాయతీ అధికారులు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ మురికి నీరు వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పలు డ్రైనేజీలు క్లీన్ చేయకపోవడం వల్ల చెత్తాచెదారం పేరుకుపోయి కంపు కొడుతున్నాయి. ఇకనైనా పంచాయతీ సంబంధించిన అధికారులు గ్రామంలో పర్యటించి చెత్తాచె దారాన్ని తొలగించి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడు తారని పలువురు ప్రజలు చర్చించుకుం టున్నారు.



# ప్రభుత్వ వైద్యశాలలో అన్నదానం

సోమందేపల్లి మేజర్ న్యూస్ : పట్టణములోని ప్రభుత్వ వైద్యశాలలకు చికిత్సల కోసం వచ్చే గర్భిణీలకు గత 5 సంవత్స రాలుగా అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ



వైద్యశాలలో చికిత్సల కోసం వస్తున్న గర్భిణీలకు గత ఐదు సంవత్సరాలుగా ప్రస్తుత బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు తెలియజేశారు. ఎంతో దూరం నుండి మండల వ్యాప్తంగా వైద్య పరీక్షలకు వస్తున్న గర్భిణీలకు అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందని తమ సంతోషాలను వైద్యధికారులు గర్భిణీ స్త్రీలు వ్యక్తపరిచారు. ఆమె మన రాష్ట్రంలో ఉన్నత పదవులు అనుభవించాలని రాష్ట్ర ప్రజలకు అనేక సేవలు అందించాలని ఆ దేవుడు సహాయ సహకారాలతో ధైర్య సాహసాలు ఆర్థిక బలం సమకూర్చాలని ఈ సందర్భంగా భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిద్ద లింగప్ప, వడ్డే సురేష్, నాగేంద్ర, శ్రీరాములు, రమేష్ యాదవ్, మద్దిలేటి, మురళి, వైద్యాధికారులు, గర్భిణీ స్త్రీలు ఉన్నారు.

# మండల స్థాయి పాఠశాల ఆటల పోటీల ఎంపిక

ఉరవకొండ మేజర్ న్యూస్ : మండల స్థాయి పాఠశాల ఆటల పోటీల ఎంపిక స్థానిక ఎస్.కె ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు హెచ్. ఈశ్వరప్ప, రమాదేవి తెలిపారు. పాఠశాల ఆటల పోటీల వివరాలను మండల ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప సోమవారం విలేకరులకు తెలిపారు. సెప్టెంబర్ 11వ తేదీన మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి పోటీలలో అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు విడిగా నిర్వహిస్తారని గుర్తు చేశారు. కోకో, కబాడీ, వాలీబాల్ తో పాటు అట్లాటిక్స్ చెస్, బ్యాడ్మింటన్ క్రీడా విభాగాలలో మండల స్థాయి పోటీలు జరపనున్నట్లు చెప్పారు. అదేవిధంగా సెప్టెంబర్ 17, 18వ తేదీలలో స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తారని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల స్థాయి పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# చౌక బియ్యం పంపిణీ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారు

ఉరవకొండ మేజర్ న్యూస్ : ప్రభుత్వం నిరుపేదలకు అందించే చౌక బియ్యాన్ని డీలర్లు అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఏడో వార్డుకు చెందిన లబ్ధిదారులు తలారి రాజేశ్వరి, కుళ్లాయమ్మ, రాధమ్మ, లక్ష్మీ దేవమ్మ వాపోయారు. సోమవారం తమకు సక్రమంగా చౌక బియ్యం పంపిణీ చేయడం లేదని లబ్ధిదారులు తహశీల్దారు ఎస్. మహబూబ్ బాషా కు ఫిర్యాదు చేశారు. తహశీల్దారు లబ్ధిదారుల వివరాలను సేకరించి తమకు చౌక బియ్యం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ



జరిగేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్డుదారులు ప్రేమ్ కుమారి, లక్ష్మి, సుజాత, పద్మావతి, తలారి వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడకు వెళ్లిన పంచాయతీ సిబ్బంది



ఉరవకొండ మేజర్ న్యూస్ : భారీ వరదల నేపథ్యంలో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం, విద్యుత్ మరమ్మతు పనులు నిర్వాహనకు ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది తరలి వెళ్లారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పనుల నిమిత్తం సిబ్బందిని విజయవాడకు పంపినట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ సోమవారం తెలిపారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శి వంశీ తో కలిసి నలుగురు పారిశుద్ధం కార్మికులు, విద్యుత్తు పనుల నిమిత్తం గురికాల వన్నూరు స్వామి, ప్రసాద్ సోమవారం వేకువ జామునే విజయవాడ చేరుకొని మొదటి రోజు పరిసర ప్రాంతాల్లో విధుల్లో పాల్గొన్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# మా టీచర్.. మాకు కావాలని ఎంఈఓకు వినతిపత్రం అందజేత

పరిగి మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని భాగ్యలక్ష్మిని శ్రీరంగరాజులపల్లికి బదిలీ చేయడంతో పెద్దిరెడ్డిపల్లికి చెందిన విద్యార్థులు గ్రామస్తులు సోమవారం ఎంఈఓ కార్యాలయంలో మా టీచర్ మాకు కావాలి అంటూ ఎంఈఓ లక్ష్మీదేవి కి వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ భాగ్యలక్ష్మి ఉపాధ్యాయుని విద్యా బోధనల ద్వారా గతంలో పది మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో ఎంట్రెన్స్ ద్వారా సీట్లు పొందారు విద్యార్థుల అభివృద్ధి కొరకు ఆమెను అదే పాఠశాలకు నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగమ్మ, శివ, నాగరాజు, గంగాధర్ రెడ్డి, అశ్వత్థనారాయణ, గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ మేధస్సు అనుసంధానంతో వేగంగా సేవలు

## అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కృత్రిమ మేధస్సు ను ఉపయోగించి సేవలను వేగంగా, ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో మంచి ప్రయోజనం చేకూరుతోందని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం తెలియజేశారు. రష్యాలోని ఖజాన్ లో ఐదవ అంతర్జాతీయ సదస్సు సందర్భంగా డిజిటల్ వీక్- 2024 అనే సదస్సును నిర్వహించారు. సదస్సులో ఆన్లైన్ ద్వారా ఆఫ్లైన్ ద్వారా మాట్లాడేందుకు 48 దేశాలకు రష్యా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. అనంతపురం మేయర్ సోమవారం సాయంత్రం ఆన్లైన్ ద్వారా 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న ఆధునిక పట్టణ సేవలు- కృత్రిమ మేధా అనుసంధానం' అనంతపురం నగరం లోను, ఆంధ్రప్రదేశ్ లోను జరుగుతున్నటువంటి డిజిటల్ ప్రక్రియ కృత్రిమ మేధ ద్వారా అమలు అవుతున్న పలు అంశాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో వరదలు ప్రజలకు కనీసం ఆహారాన్ని కూడా తీసుకెళ్లడానికి అవకాశం లేకుండా ఉండడంతో ప్రభుత్వం డ్రోన్ల ద్వారా ఆహారాన్ని అందించి వినూత్న విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల జీవన నైపుణ్యాలు, విధానాలు మెరుగుపరచడా నికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని యువత కూడా కృత్రిమ మేధా పై ఎక్కువగా ఆసక్తి చూపుతూ అందుకు సంబంధించిన కోర్సులను చేసి అందులో ఉపాధి పొందుతున్నారు అన్నారు. అనంతపురం నగరంలో తాగునీరు, పారిశుద్ధ్యం ఈ తరహా సాంకేతిక పరిస్థితులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. నగరంలో దోమలను నివారించి ప్రజలకు ఆరోగ్య ప్రమాణాలు పెంచడం కోసం డ్రోన్ల ద్వారా పిచికారి చేసి దోమలను నివారించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. నగరంలో ట్రాఫిక్కు నివారణలో కూడా డిజిటల్ విధానం దోహదపడుతోందన్నారు. అనంతపురం నగరపాలక లో డిజిటల్ చెల్లింపుల ద్వారా పన్నులు ఆన్లైన్ విధానంలో చెల్లించడానికి అవకాశం కల్పించామన్నారు.



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి జమ కావడానికి డిజిటల్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. విద్యా రంగంలో కూడా నాడు నేడు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపరిచి డిజిటల్ తరగతులు, వైఫై అనుసంధానం చేశారన్నారు. పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ప్రవేశపెట్టడంతో పాటు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్స్ అందజేశారన్నారు. డిజిటల్ సేవలను పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా మరింతగా చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల భద్రతకు సంబంధించి పోలీసు శాఖలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా ప్రజలు తమ ఇంటికి తాళం వేసి వెళితే వారు ఎక్కడున్నా వారి సొమ్ముకు భద్రత చేకూరే విధంగా సీసీ కెమెరాలు సంబంధిత పోలీస్ స్టేషన్కు అనుసంధానం చేయడం వల్ల రక్షణ ఉండే ఎంతో విప్లవాత్మకమైన మార్పుకు నిదర్శనం అన్నారు. వివిధ దేశాలకు చెందినటువంటి ప్రతినిధులు పాల్గొన్న అంతర్జాతీయ సదస్సులో అనంతపురం కు అవకాశం కల్పించడం రష్యా తో పాటు వివిధ దేశాలతో మంచి సంబంధాలు, పరస్పర అవగాహనకు అవకాశం ఉంటుందని భావిస్తున్నానన్నారు.

# ఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్‌గా డాక్టర్ సూర్యనారాయణ

**కదిరి, మేజర్ న్యూస్:** జాతీయ ఇండియా ఫిలిం మేకర్ అసోసియేషన్ చైర్మన్ గా మునిసిపల్ పరిధిలోని 16 వార్డ్ బేరిపల్లి కాలనీకి చెందిన డాక్టర్ అక్కమ్మగారి సూర్య నారాయణని చైర్మన్ గా ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు దిలీప్ కుమార్ , రామచంద్ర రెడ్డి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఒడిస్సా రాష్ట్రానికి ఇండియన్ ఫిలిం మేకర్ అసోసి.యేషన్ స్టేట్ ప్రెసిడెంట్ గా సుమన్, తమ అధికారికంగా వెబ్సైట్ ద్వారా ప్రకటించారన్నారు. జాతీయ చైర్మన్ కు సూర్యనారా యణ గారు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సినీ పరిశ్రమకు తన సేవలో అందిస్తానని, కళాకారులకు తన వంతు సహకారం చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా నెల 17న భువనేశ్వర్ లో జరిగే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఒడి.స్సా జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవం నిర్వహిస్తారని, ఈ ఫెస్టివల్‌లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చిత్రనిర్మాతలు రూపొందించిన చిన్న, ప్రామాణికమైన చిత్రాలను ప్రదర్శిస్తారన్నారు.జయదేవ్ భవన్‌లో జరిగే ఈ ఫెస్టివల్‌లో దాదాపు



100 చిత్రాలను ప్రదర్శించు కున్నారని తెలియ జేశారు. ఈ ఫిలిం ఫెస్టివల్ కి ఫ్యూచర్ ఫిలిమ్స్ , షార్ట్ ఫిలిమ్స్ , డాక్యు మెంటరీ , వెబ్ సిరీస్ చిత్రనిర్మాతలు కూడా ఫెస్టివల్‌లో పాల్గొ నవచ్చు. అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొనవచ్చు సినిమా సమర్పణకు చివరి తేదీ 10 అక్టోబర్ 2024 ఈ విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు దిలీప్ కుమార్, హెచ్ ఆర్ రెడ్డి , చైర్మన్ ఎ. సూర్యనారాయణ , ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, సినీ దర్శకుడు పవన్ కుమార్, ఎస్. బాదుల్లా ఒడిశా రాష్ట్ర అధ్యక్షుడు కెకె సుమన్ పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం

లేపాక్షి మేజర్ న్యూస్:మండల పరిధిలోని చోళసముద్రం గ్రామ పంచాయతీ నాగనపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం లో పాల్గొన్న లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ .నాగనపల్లి గ్రామ ప్రజలు, పెద్దలు,మహిళలు యువత ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి , వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలునిర్వహించి, ప్రసాదాలు అందజేశారు.గ్రామప్రజలు అందరు పూజలో పాల్గొని ఆ వినాయకున్ని ప్రార్థిస్తూ కరణం రమానందన్ కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా పేదలకు సహాయం చేసే శక్తి సమర్థ్యం ఇవ్వాలని కోరుకున్నారు. అనంతరం ఆయన కు పూలమాలలతో , శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.



# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరు లో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గోగుల నారాయణ (75) మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం లోని వెంకట గారి పల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద రోడ్డుపై వెళ్తుండగా వేగంగా వచ్చిన ద్విచక్ర వాహన దారుడు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన వృద్ధుడిని ఆటోలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పరీక్షించి నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఎమ్మెల్యే సునీతమ్మను కలిసిన నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు

రామగిరి మేజర్ న్యూస్ : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 23వ తేదీన హిందూ పురంలో జరగబోయే త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవ సభకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఆహ్వానించడం జరిగిందని జిల్లా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు రామాంజనేయులు ( బిగ్ బాస్) తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ అధ్యక్షులు మంజునాథ ,ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనంలో పాల్గొన్న నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా గ్రామాలలో పెద్ద ఎత్తున వినాయక విగ్రహ ప్రతిమలను ఏర్పాటు చేసి, మూడు రోజులపాటు పూజ నిర్వహించారు. సోమవారం గ్రామాల లో వినాయక నిమజ్జన కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించారు. మండలంలోని చీకటి మానిపల్లెలో వినాయక నిమజ్జనం లో వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల కన్వీనర్ బైక్ భాస్కర్ రెడ్డితో వినాయకునికి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బైక్ భాస్కర్ రెడ్డి మాట్లా డుతూ ఇటువంటి అల్లర్లు జరగకుండా యువత ఓపికతో నిమజ్జన కార్యక్ర మాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన పిలుపుని వ్వడం జరిగింది. కుల మతాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైకు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు, నరసింహులు, శ్రీరాములు, గణేష్, నరేష్ పాల్గొన్నారు.



# పర్యావరణ సేవకు డికి సేవారత్న పురస్కారం

కదిరి, మేజర్ న్యూస్ : 14 సంవత్సరాలు సోమరాజు ఫౌండేషన్ పూర్తి చేస్తున్న సందర్భంలో దేశంలోని స్వచ్ఛంద సేవకులకు అవార్డులు అందజేస్తున్నారు. అందులో భాగంగా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ గా, గత ఆరు సంవత్సరాలుగా ఖాళీ సమయంలో కదిరి ఏరియాలో పర్యావ రణం పై వీర మారుతి గ్రామాలు, మటన్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నే ల 14న అవార్డుల ప్రధానత్వంలో భారత సేవారత్న అవార్డును అందుకోనున్నారు. అవార్డు రావడానికి ఎంపిక చేసిన దోమల రాజు ఫౌండేషన్ చైర్మన్ ఎస్ శివరాజ్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



# వినాయక ఉత్సవాల్లో చిన్నారుల కోలాటం..

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్థానిక సిద్ధి వినాయక ఆలయం వద్ద చిన్నారుల చే నిర్వహించిన జానపద కోలాట నృత్యాలు పలువురి ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వేదమంత్రాలు నడుమ శ్రీ సిద్ధి వినాయక విగ్రహానికి అభిషేక,అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అలంకారణలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శ్రీ రామాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొల్లపురం జానపద సంగీత దర్శకుడు అశ్వర్థ నారాయణ శిష్య బృందం చే ఆటపాటలచే కోలాటం నృత్యాలు నిర్వహించారు. చిన్నారులు ఎంతో నైపుణ్యముతో నిర్వహించిన కోలాట నృత్యాలు పలువురిని అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక దేవాలయం, శ్రీ రామాలయ ట్రస్ట్ సభ్యులు ఎం ఓ నరసింహప్ప, వెంకటేశ్వర శెట్టి, ప్రముఖ కళాకారుడు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# పైశాచికంగా సాగిన వైసిపి ఐదేళ్ల పాలన...

- చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టినా నిరూపించలేకపోయారు..
- చంద్రబాబు నిజాయితీకి పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలు...- నిరంకుశ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారు..
- అయినా తీరు మారని జగన్ రెడ్డి వరదల సమయంలో బురద రాజకీయాలు చేస్తున్నారు..
- తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జి. వెంకటశివుడు యాదవ్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని అక్రమ అరెస్టు చేసి ఏడాది పూర్తయిందని, ఆయన ను అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్రమే కాకుండా దేశంలోని ప్రజలందరు ముక్త కంఠంతో ఖండించారని అనంతపురము జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో ఏపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయని, దేశవ్యాప్తంగా మద్దతు పలికారని, ప్రత్యేకించి 70 దేశాల్లో చంద్రబాబు అరెస్టుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి, చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా అంటే 12 గంటలు పట్టిందని, ఇలా అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం దక్కలేదంటే అతిశయోక్తి కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆ సమయంలో చంద్రబాబు నాయుడుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించ లేదన్నారు. రికార్డులను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయన్ను నిందితుడిగా చేర్చినట్లు స్పష్టమవుతున్నది. అంతేకాక ఆయనను అరెస్టు చేయడానికి ముందు మాత్రమే నమోదు చేసినట్లు తేటతెల్లమవుతుందని ఏపి హైకోర్టు వ్యాఖ్యానించిందని గుర్తు చేసారు. 4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చలేని శ్రీ నారా చంద్రబాబునాయుడు ని జగన్ రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి నేటికి ఏడాది అవుతోంది. ఏ తప్పూ చేయకపోయినా, అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. సైకో తీరుకు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారందరూ స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలియజేసేలా చేశారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే అక్రమ అరెస్టుగా అయిదేళ్ల వైసీపీ పాలన సాగింది. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ లో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని, ఆ తర్వాత రూ. 300 కోట్లు అని, ఆ తర్వాత రూ. 30 కోట్లు అని చివరికి 3 పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు నిరూపించలేక పోయారు. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా తీవ్ర వేధింపులకు గురిచేశారు. న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారు. జగన్ తన లూటీ నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్ మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారు. వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేక పోయారు. వైసీపీ అవినీతి, అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా జగన్ రెడ్డి వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారన్నారు.

నీతి, నిజాయితీ, చట్టబద్ధతకు పెద్దపీట వేసే చంద్రబాబు వ్యక్తిత్వానికి మరోసారి సమున్నతంగా తలెత్తుకుని నిలబడేలా తెలుగు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోందని, వృద్ధాప్య పింఛన్ రూ. 4 వేలకు పెంచడం, 16347 ఉద్యోగాలతో మెగా డీయస్సీ, స్కిల్ సెన్సస్, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, ప్రకృతి విపత్తుల సమర్ధ నిర్వహణ వంటి వాటిపై దృష్టి పెట్టిందని తెలిపారు. ఆలం నరసానాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్ళ జగన్ పాలన, లూటీలు, నేరాలు, కక్షలకు, కార్పణ్యాలతో కాలం వెలిబుచ్చితే, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతోందన్నారు. ప్రస్తుతం విజయవాడలో అకాల వర్షాలకు అతలాకుతలమైన విజయవాడ నగరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవిశ్రాంతంగా పనిచేస్తుంటే, జగన్ రెడ్డి ఇప్పటికి పనికిమాలిన రాజకీయాలకు పాల్పడుతూ కనీసం వరద బాధితులకు ఒక్క పులిహోర ప్యాకెట్ కూడా ఇవ్వకుండా పత్తాలేకుండా పోయారని, బెంగళూరు పాలెస్ తో ఉంటూ కనీసం 10 నిముషాలు కూడా వరద నీటిలో ఉండకుండా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు పై లేనిపోని నీచమైన మాటలు మాట్లాడుతున్నారని, కనీసం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోమని హితవు పలికారు. సమాజంలో మాజీ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గౌస్ మొద్దీన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని జగన్ రెడ్డి కక్షతో అక్రమ అరెస్టు చేసారని, దాని పాపం ఇప్పుడు అనుభవిస్తున్నాడని తెలిపారు. మా నాయకుడు నిబద్ధతో ప్రజలకు సేవచేసారని, మీలాగా ఆంధ్రప్రదేశ్ ను నాశనం చేయలేదని తెలిపారు. సమావేశంలో ఏపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జి. అదెన్న, అనంతపురము జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు జిరాయత్ గౌస్ మొద్దీన్ లు పాల్గొన్నారు.

## గణేష్ ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాల ఊరేగింపులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. సోమవారం సాయంత్రం స్థానిక సప్తగిరి సర్కిల్, బసవన్నకట్ట, గాంధీబజార్, తాడిపత్రి బస్టాండు, తిలక్ రోడ్డు, బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం బైపాస్ మరియు రుద్రంపేట కూడళ్లలో పర్యటించారు. తొలి రోజు నిమజ్జనంలో భాగంగా అనంతపురం, పరిసర గ్రామాలలోని వినాయక ప్రతిమలకు నిమజ్జనం చేపట్టారు. కొడిమి, రాచానపల్లి నిమజ్జనం పాయింట్లను సందర్శించి అక్కడి





పరిస్థితులను సమీక్షించారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రతిమలు నిమజ్జనం చేశారు, ఇంకా ఎన్ని వచ్చే అవకాశముందని అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగించాలని సూచించారు. అదేవిధంగా ఈనెల 11 వ తేదీన నిర్వహించే ఐదవ రోజు నిమజ్జనం కార్యక్రమానికి తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు ట్రాఫిక్ సి.ఐ రఘుప్రసాద్, తదితరులు వెంట వెళ్లారు.



## ప్రజా నాయకుడు చంద్రబాబు
# అక్రమ అరెస్టుకు ఏడాది

**- శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు వడ్డే అంజన్నప్ప**

హిందూపురం మేజర్ న్యూస్: వైసీపీ పాలన ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల్లో అరెస్టుకు ఏడాది అని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత. అందుచేతనే చంద్రబాబు ను అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారు. అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. దేశవ్యాప్తంగా మద్దతు పలికారు. 70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారు. విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా అంటే 12 గంటలు పట్టింది. అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే అతిశయోక్తి కాదు అన్నారు.

### హైకోర్టు వ్యాఖ్య..

చంద్రబాబుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించడం లేదు. రికార్డులను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితుడిగా చేర్చినట్లు స్పష్టమవుతున్నది. అంతేకాక ఆయనను అరెస్టు చేయడానికి ముందు మాత్రమే నమోదు చేసినట్లు తేటతెల్లమవుతుంది. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా తీవ్ర వేధింపులకు గురిచేశారు. న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారు. వైసీపీ అవినీతి, అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధతకు పెద్దపీట వేసే చంద్రబాబు వ్యక్తిత్వానికి మరోసారి సమున్నతంగా తలెత్తుకుని నిలబడేలా తెలుగు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. జగన్ పాలలో తన లూటీ నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి అధికారంలోకి రాగానే చంద్రబాబు లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్ మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారు. వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేకపోయారు.అయిదేళ్ల జగన్ పాలనలో చంద్రబాబు నాయుడు పై 12కు పైగా తప్పుడు కేసులు నమోదు చేశారు.విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాధిపతిగా ఉన్న కొల్లి రఘురామిరెడ్డి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లను వేధించడమే లక్ష్యంగా పనిచేశారు.సిట్ ఇన్ చార్జ్ గా రఘురామిరెడ్డిని నియమించి ఫైబర్ నెట్, స్కిల్, అమరావతి కేసుల్లో టీడీపీ నేతలను వేధించేందుకు ప్రయత్నించారు.

### అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలకు పెంచడం, 16347 ఉద్యోగాలతో మెగా డీయస్సీ, స్కిల్ సెన్సస్, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, ప్రకృతి విపత్తుల సమర్ధ నిర్వహణ వంటి వాటిపై దృష్టి పెట్టింది. అయిదేళ్ల జగన్ పాలన, లూటీలు, నేరాలు, కక్షలకు, కార్పణ్యాలతో కాలం వెళ్లబుచ్చితే, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతోంది అన్నారు.